ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



సంగారెడ్డి

20

మంగళవారం 1 ఆగస్టు 2017



రెవెన్యూ అధికారులు తమ పంటలను నాశనం చేశారంటూ జొన్న కాడలతో కలెక్టరేట్‌కు వచ్చిన బాధితులు

సారూ.. మా మొర ఆలకించరూ!

- ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ
- సమస్యలను పరిష్కరించాలని వినతులు
- విన్నపాలను సత్వరమే పరిష్కరిస్తాం
- జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు భరోసా

4 లో



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

సాంకేతిక పరిజ్ఞానంతో

నేరాల అదుపు

- అందుకు ఏడు కమిటీల ఏర్పాటు
- జిల్లాకు రాపిడ్ కప్
- అధికారులు, సిబ్బందికి శిక్షణ శిబిరాలు
- జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

4 లో



సాఫ్ట కళ!

జిల్లాలో సాఫ్ట్‌వేర్ కంపెనీల ఏర్పాటుకు భూసేకరణ

- వెయ్యి ఎకరాలను సమీకరించాలని జిల్లా రెవెన్యూ శాఖకు ప్రభుత్వ ఆదేశం
- అసైన్డ్ భూముల రైతులతో అధికారుల చర్చలు
- ఎకరాకు కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్
- రూ.35 లక్షలు, అర్హులకు డబుల్ ఇల్లు ఇచ్చేందుకు సమ్మతి
- భూ సేకరణకు మార్గం సుగమం

5 లో

జిల్లా త్వరలో సాఫ్ట్‌వేర్ కళ సంతరించుకోనున్నది. రాష్ట్ర రాజధానికి ఆనుకుని, కంపెనీల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న రామచంద్రాపురంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఆ మేరకు వెయ్యి ఎకరాల భూమిని సేకరించాలని జిల్లా రెవెన్యూ శాఖను ఆదేశించింది. దీంతో మండల పరిధిలోని కొల్లూరు, ఉస్మాన్‌నగర్ గ్రామాల్లో అసైన్డ్ భూములను ఆర్డీవో, తహసీల్దార్ పరిశీలించారు. పలుమార్లు రైతులతో సమావేశమై ఎకరాకు రూ.30 లక్షలతో పాటు అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇస్తామని హామీ ఇచ్చి వారిని ఒప్పించారు. దీంతో సంగారెడ్డి జిల్లాలో సాఫ్ట్‌వేర్ కంపెనీల రాకకు మార్గం సుగమమైంది.



భూమికి పచ్చని రంగేసినట్టు!

- పచ్చదనంతో కాలనీలకు కళ
- పటాన్‌చెరులో ఏపుగా పెరిగిన చెట్లు
- పదేళ్ల కిత్రం నాటిన కాలనీలవాసులు
- పరిశ్రమల సహకారంతోనే పచ్చదనం

5 లో



పాషమైలారంలో వనాన్ని తలపిస్తున్న వరుస చెట్లు

ఇంటర్వ్యూ



18000 మొక్కలు నాటుతాం

- ప్రభుత్వ పాఠశాలల్లో 2 శాతం పెరిగిన అడ్మిషన్లు
- ఇక నుంచి అన్ని తరగతులకు ప్రత్యేక ప్రణాళిక
- ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ శ్యాంప్రసాద్‌రెడ్డి

సిద్దిపేట టౌన్: హరితహారంలో భాగంగా జిల్లాలోని పాఠశాలల్లో సుమారు 18000 మొక్కలు నాటనున్నట్లు ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ శ్యాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ఎంత శాతం మేరకు అడ్మిషన్లు పెరిగాయి ?

ఈ విద్యా సంవత్సరం 2 శాతం మేరకు అడ్మిషన్లు పెరిగాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పెరుగుదలకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

బడిబాట కార్యక్రమాల ద్వారా ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాం. ఆయా గ్రామాల్లోని అన్ని వర్గాల ప్రజలతో కలిసి అడ్మిషన్ల పెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నాం.

విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలలపై చర్యలేమిటి ?

విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలలను సర్వే చేస్తున్నాం. తక్కువకు గల కారణాలను తెలుసుకుంటున్నాం. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్నాం.

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయా ?

మంత్రి హరీశ్‌రావు సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఫర్నిచర్, టాయిలెట్స్, మంచినీరు తదితర సౌకర్యాలను కల్పించాం.

ఉపాధ్యాయుల్లో వృత్తినైపుణ్యం పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు ?

ఎస్‌సీఈఆర్‌టీ ఆదేశాల మేరకు ఉపాధ్యాయుల్లో వృత్తినైపుణ్యం పెంచడానికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాం.





శిక్షణ ఇస్తున్న ఇన్‌స్ట్రక్టర్ , హ్యాండ్ ఎంబ్రాయిడరీ పై శిక్షణ పొందుతున్న మహిళలు

ఉపాధికి మార్గంగా శిక్షణ

- చేతితో ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్ శిక్షణపై ఆసక్తి చూపుతున్న మహిళలు
- ఉపాధి కోర్సుకు మంచి స్పందన
- ప్రధానమంత్రి కౌసల్య వికాస్ యోజన కింద రెండు నెలల పాటు శిక్షణ

హుస్నాబాద్ : హుస్నాబాద్ పట్టణంలోని ఎస్‌బీహెచ్ కార్యాలయం ముందు ప్రతాప్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హ్యాండ్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్ శిక్షణపై మహిళలు అసక్తి కనబర్చుతున్నారు. ప్రధానమంత్రి కౌసల్య వికాస్ యోజన కింద మహిళలకు ఇందులో రెండు నెలల పాటు శిక్షణ ఇస్తున్నారు. మొదటి దఫాలో హైండ్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్సపై శిక్షణ ఇసున్నారు. అలాగే బ్యూటీషియన్, స్పోకెన్ ఇంగ్లిష్, టైలరింగ్, కంప్యూటర్ వంటి వాటిపై శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలో హ్యాండ్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్సపై నాలుగు బ్యాచ్‌లకు ఒక బ్యాచ్‌కు నాలుగు గంటల చొప్పున నేర్పిస్తున్నారు. దాదాపు 120 మంది ఇందులో శిక్షణ పొందుతున్నారు. శిక్షణకు సంబంధించిన మెటీరియల్‌ను ఉచితంగా మహిళలకు అందిస్తున్నారు. రెండు నెలల శిక్షణ అనంతరం పరీక్ష నిర్వహించి ఇందులో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేస్తారు. ప్రతాప్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు దాదాపుగా నాలుగు వేల మందికి వివిధ పనులపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.మహిళలకు ఈ శిక్షణ స్వయం ఉపాధికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు. ప్రస్తుతం మగ్గం వర్క్‌లు అతివల మనసును దోచేస్తున్నాయి. మగ్గం వర్క్స్‌లో డిజైన్ చేసిన చీరలతో పాటు అందుకు అనువైన డిజైన్ జాకెట్లు ధరించడానికి మహిళలు ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఇది నేర్చుకుంటే మంచి ఉపాధి పొందే అవకాశాలున్నాయి. మగ్గం వర్క్స డిజైన్ చేస్తే రోజుకు దాదాపుగా రూ. 300 నుంచి రూ. 400 వరకు ఉపాధి లభిస్తుంది. అందుకే మహిళలు ఆసక్తి కనబర్చుతున్నారు.



హ్యాండ్ ఎంబ్రాయిడరీపై శిక్షణ పొందుతున్న మహిళలు

4 వేల మంది మహిళలకు శిక్షణ ఇచ్చాం



ప్రతాప్ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్దారా వివిధ రంగాలపై దాదాపు నాలుగు వేల మంది మహిళలకు శిక్షణ ఇచ్చాం. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ శిక్షణ ఇస్తున్నాం. ప్రస్తుతం హైండ్ ఎంబ్రాయిడరీ,మగ్గం వర్క్సపై శిక్షణ ఇస్తున్నాం. రెండవ బ్యాచ్‌లో కుట్టుమిషన్, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లిష్, బ్యూటిషియన్ కోర్సులు వంటి వాటిపై కూడ శిక్షణ ఇచ్చే అవకాశం ఉంది.రెండు నెలల పాటు శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ప్రధానం చేస్తాం.

- సీహెచ్ సృజన,శిక్షణ కేంద్రం ఇన్‌చార్జి

ఉపాధికి ఎంతో ఉపయోగపడుతుంది



ఈ శిక్షణ పొందిన మహిళలు దీంతో భవిష్యత్తులో ఉపాధి పొందవచ్చు. ఇందులో శిక్షణ పొందడంతో సర్టిఫికెట్ కూడ లభిస్తుంది. కొద్దోగొప్పో చదివిన మహిళలకు కూడ ఈ శిక్షణ ఇవ్వడం సంతోషం.

- నాగశ్రీ

మంచి శిక్షణ ఇస్తున్నారు.



ఇంటి వద్ద ఖాళీగా ఉండే వారికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది. ఇక్కడ మంచి శిక్షణ ఇస్తున్నారు. ఇది నేర్చుకున్న తరువాత పని చేస్తే ఆర్థికంగా ఎదగవచ్చు. ఇలాంటి శిక్షణలు ఉచితంగా పెట్టడం అభినందనీయం.

- ఎస్. శ్వేత

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ఉద్యోగపర్వం

- చందుల వీరసోమయ్య, ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షుడు



ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సి ఉంది. వారి కుటుంబ శ్రేయస్సు కోసం కొన్ని సౌకర్యాలు కల్పించాలి. కాలక్రమేణా విశ్రాంత ఉద్యోగుల పింఛన్లు, రావాల్సిన ఆర్థిక లావాదేవిలు సులభతరం కావడం చాలా సంతోషకరం. కాని ఇంకా చాలా సమస్యలున్నాయి. పీఆర్సీ సిఫారసు మేరకు 70 సంవత్సరాలకు 15శాతం అదనపు పెన్షను ఇవ్వాలి. 2000 సంవత్సరం నుంచి కాకుండా 1968 నుంచి తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వారికి ఇన్సెంటివ్ ఇవ్వాలి. పీఆర్సీ బకాయిలు రెండు వాయిదాల్లో చెల్లించాలి. గృహవసతి లేని వారికి డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేయాలి. డబ్బు చెల్లింపులు లేకుండా అన్ని ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యం కల్పించాలి. సీనియర్ సిటిజన్లకు బస్సు చార్జీల్లో 50శాతం రాయితీ ఇవ్వాలి. ప్రతి జిల్లాలో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలి.

- హుస్నాబాద్

ఆలయం చుట్టూ ప్రదక్షిణలు ఎందుకో తెలుసా



- కోహెడ ప్రసాదరావు, పురోహితుడు



పూర్వ కాలంలో గణపతి తన తల్లిదండ్రులైన పార్వతి పరమేశ్వరులకు ప్రదక్షిణలు చేసి భూ మండల ప్రదక్షిణ చేసినంత ఫలితాన్ని పొందారు. ప్రదక్షిణ అర్థం ఏమిటంటే.. ప్ర అంటే పాపాలకు నాశనం, ద అంటే మన కోరికలు తీర్చుమని, క్షి అంటే మళ్లీ మంచి జన్మ కావాలని, ణ అంటే మన అజ్ఞానం పోయి ఆత్మజ్ఞానం కావాలని అర్థం. ఆలయ ప్రదక్షిణ భూ ప్రదక్షిణ అవుతుంది. హే భగవాన్ నేను నిన్నే అనుసరిస్తూ నీ చుట్టూ తిరుగుతున్నానని అర్థం. ప్రదక్షిణలు చేసేప్పుడు ఆ అలయంలోని దేవునికి సంబంధించిన శ్లోకం కాని, మంత్రం కాని చదవాలి. ఒకవేళ అవి తెలియపోతే ఆ ఆలయంలోని దేవున్ని మనస్సులో తలుచుకుంటూ ప్రదక్షిణ చేయాలి.

- హుస్నాబాద్

పాము కాటుతో మహిళ మృతి

కంగ్టి: వ్యవసాయ పనుల కోసం పొలానికి వెళ్తున్న మహిళ పాము కాటుతో మృతి చెందిన ఘటన సోమవారం మండల పరిధిలోని చాప్టా(కె)లో జరిగింది. చాప్టా(కె) గ్రామానికి చెందిన జగదేవి (42) ప్రతి రోజూ మాదిరిగా సోమవారం పొలానికి వెళ్తుండగా దారిలో పాము కాటు వేయడంతో చికిత్స నిమిత్తం బాన్సువాడి వైద్యశాలకు తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందిందని గ్రామస్థులు తెలిపారు. మృతురాలికి భర్త ముగ్గురు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వం జగదేవి కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ సవితా బస్వరాజ్ కోరారు.

బొల్లారం రెడ్డీస్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం

● ముగ్గురు కార్మికులకు గాయాలు

జిన్నారం: బొల్లారం పారిశ్రామిక వాడలో డాక్టర్ రెడ్డీస్ యూనిట్-3 పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో పరిశ్రమలో అగ్ని ప్రమాదం సంభవించగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీనాథ్, వెంకటరమణ గాయపడగా, మహేశ్ అనే కార్మికుడి పరిస్థితి విషమంగా ఉంది. వారిని చికిత్స కోసం అంబులెన్సులో అపోలో ఆసుపత్రికి తరలించినట్లు బొల్లారం సీఐ సతీష్‌రెడ్డి తెలిపారు.

భార్య ఆత్మహత్య కేసులో ఏడేళ్ల జైలు

రామచంద్రాపురం: అదనపు కట్నం కోసం భర్త, కుటుంబ సభ్యులు వేధించడంతో గృహిణి ఆత్మహత్య చేసుకున్న కేసులో నేరస్తులకు ఏడు సంవత్సరాల జైలు, రూ.1500 జరిమాన విధిస్తూ సంగారెడ్డి జిల్లా కోర్టు జడ్జి సాయి కల్యాణ చక్రవర్తి సోమవారం తీర్పు నిచ్చారు. రామచంద్రాపురం సీఐ భాస్కర్ వివరాల ప్రకారం పట్టణంలోని బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో నివాసముంటున్న అవశలి నవీన్‌కుమార్ వరంగల్ జిల్లా మహబూబబాద్‌కు చెందిన స్వాతి(22)ని మూడేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. వివాహ సమయంలో తండ్రి రాగి పర్వతచారి నగదుతో పాటు గృహోపకరణాలు కట్నం రూపంలో సమర్పించి ఘనంగా వివాహం చేశారు. వివాహం జరిగిన కొన్ని నెలలకే భర్త నవీన్‌కుమార్, అతని కుటుంబ సభ్యులు కళావతి, శ్రీనివాస్ చారి అదనపు కట్నం కోసం స్వాతిని వేధించసాగారు. వేధింపులు భరించలేక రెండేళ్ల క్రితం స్వాతి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ కేసులో పీపీగా ఎన్.శివరాం ప్రసాద్ డీఎస్పీ వ్యవరించగా, డీఎస్పీ కవిత విచారణ చేపట్టారు.

వరకట్న హత్య కేసులో రెండేళ్ల జైలు

మునిపల్లి: వరకట్న హత్య కేసులో మండల పరిధిలోని పెద్ద గోప్లారం గ్రామానికి చెందిన ప్రదీప్‌కు రెండేళ్ల జైలు, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ సోమవారం జిల్లా న్యాయమూర్తి కల్యాణచక్రవర్తి తీర్పు వెలువరించినట్లు మునిపల్లి ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపారు. పెద్దగోప్లారం గ్రామానికి చెందిన సంతోష గత సంవత్సరం సెప్టెంబర్‌లో వరకట్న వేధింపులకు బలైంది. సంగారెడ్డి డీఎస్పీ తిరుపతన్న కేసును పరిశోధన చేయగా, పీపీ శివరాంప్రసాద్ బాధితుల తరపున కేసును వాదించారు.

వ్యక్తిపై దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదు

కల్హేర్: తన పని తాను చేసుకుంటున్న కల్హేర్‌కు చెందిన కస్ప పోచయ్యను ఇదే గ్రామానికి చెందిన ఇందూరు రాజు ఆయన కుమారుడు ప్రశాంత్ అకారణంగా దాడి చేసి కొట్టారని కల్హేర్ ఎస్ఐ ఏడుకొండలు సోమవారం తెలిపాడు. బాధితుడు పోచయ్య గంగారెడ్డి అనే వ్యక్తి దగ్గర గేదెకు పాలు పిండడానికి వెళ్తుండగా విద్యుత్ బల్బులు దొంగలిస్తున్నావంటూ పోచయ్యపై చేయి చేసుకోగా కింద పడిన పోచయ్యకు తలకు గాయం అయినట్లు తెలిపారు. బాధితుడి పిర్యాదు మేరకు తండ్రి కొడుకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపాడు.

కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

హత్నూర: మండల పరిధిలోని దౌల్తాబాద్, నస్తీపూర్ గ్రామాల్లో గల కల్లు దుకాణాలపై సోమవారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు దాడులు చేశారు. కల్లులో మత్తు పదార్థాలు ఉన్నాయన్న అనుమానంతో శాంపిల్స్ సేకరించారు. కల్లులో మత్తు పదార్థాలు కలిపే వ్యాపారులపై చర్యలు తప్పవని అన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సూపరిండెంట్ గాయత్రి, సీఐలు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



నస్తీపూర్‌లో కల్లు శాంపిల్స్‌ను సేకరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

న్యాయ వ్యవస్థలో పారాలీగల్ వలంటీర్ల సేవలు కీలకం

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికల్యాణ్ చక్రవర్తి

సంగారెడ్డి అర్బన్: న్యాయ వ్యవస్థలో పారాలీగల్ వాలంటీర్ల సేవలు కీలకమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికల్యాణ్ చక్రవర్తి అన్నారు. సంగారెడ్డిలోని స్థానిక కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పారాలీగల్ వలంటీర్ల శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు తమ హక్కులు, బాధ్యతల గురించి తెలియజేయడం పారాలీగల్ వలంటీర్ల పని అన్నారు. ఈ సమాజంలో జడ్జిల కంటే పారా లీగల్ వలంటీర్ల సేవలు ఉపయోగపడతాయన్నారు. అనంతరం న్యాయమూర్తులు లక్ష్మికామేశ్వరి, శాంతారాజు, రజని, భువనేశ్వరి మాట్లాడుతూ బాల్యవివాహాలు ఆపడంలో పారా లీగల్ వలంటీర్ల ప్రతిభ చాటాలన్నారు. పారా లీగల్ వలంటీర్లు స్వచ్ఛందంగా సమాజ సేవ చేయాలని సూచించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.భవానీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరన్న పాటిల్, న్యాయవాదులు విఠల్ రెడ్డి, రామారావు, సమరసింహా రెడ్డి, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, పారా లీగల్ వలంటీర్ల తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కల్యాణ్ చక్రవర్తి

ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌ను కలిసిన బీజేపీ నాయకులు

గుమ్మడిదల: దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమి కమాండర్ అనిషాతివారీని బీజేపీ నాయకులు సోమవారం కలిసి ఎయిర్‌ఫోర్స్ అకాడమిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని విన్నవించారు. బీజేపీ ఆల్ ఇండియా మినిమం వెజ్‌బోర్డు చైర్మన్ గోవర్ధన్, పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గిద్దె రాజు ఎయిర్‌ఫోర్స్ అకాడమిలో కమాండర్ అనిషా తివారీని కలిసి అందులో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు మోదీ అమలు చేస్తున్న ప్రకారం సీ గ్రేడ్ నుంచి ఏ గ్రేడ్‌గా మార్చి వేతనాలు ఇవ్వాలని కోరారు. అందుకు స్పందించిన కమాండర్ రెండు నెలల తర్వాత కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి 5వేల నుంచి 6వేల వరకు జీతాలు పెరుగుతాయని వారికి హామి ఇచ్చినట్లు తెలిపారు. దీంతో కార్మికులతో కలిసి వారు సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులు శ్రీనివాస్, నాగభూషణం పాల్గొన్నారు.



ఎయిర్‌ఫోర్స్‌లో కమాండర్ అనిషా తివారీని కలిసిన బీజేపీ నాయకులు

సర్వే రిపోర్ట్ జాప్యంపై చింతకుంట దళితుల నిరసన

తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా

జోగిపేట: కబ్జాకు గురవుతున్న దళితులకు చెందాల్సిన భూమి విషయంలో చేపట్టిన సర్వే రిపోర్టును బయటపెట్టడంలో సంవత్సర కాలంగా జాప్యం జరగడాన్ని నిరసిస్తూ అందోలు మండలం చింతకుంటకు చెందిన దళితులు తహసీలు కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. తక్షణమే సర్వే రిపోర్టును బహిర్గతం చేయాలంటూ కార్యాలయం గేటు మూసి వేసి దానికి అడ్డంగా కూర్చుని ఆందోళన చేశారు. ఈ సంగతి తెలుసుకున్న తహసీల్దారు నాగేశ్వర్ రావు వచ్చి దళితులతో మాట్లాడారు. అయితే, తమ గ్రామంలోని సర్వే నెంబర్ 638లో ఉన్న సుమారు 100 ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమౌతోందని ఆరోపిస్తూ, సర్వే చేయమని తాము కోరగా గత సంవత్సరం సర్వేయర్ వచ్చి సర్వే నిర్వహించారని, సంవత్సరం గడిచినా ఇంతవరకూ ఆనివేదికను బహిర్గతం చేయకపోవడంలో ఆంతర్యమేమిటని గ్రామానికి చెందిన దళితులు తహసీల్దారుతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ భూమిని సాగుచేస్తున్న ప్రైవేటు వ్యక్తికి కొమ్ము కాస్తూ, సర్వే నివేదికను బయటపెట్టడం లేదని ఆరోపించారు. దీంతో తహసీల్దారు నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ, గత సంవత్సరం సంగారెడ్డి నుంచి వచ్చిన సర్వేయర్ సర్వే జరిపారని, అయితే, ఆయన అనారోగ్యంపాలై ఆసుపత్రిలో చేరడంతోనే ఈ సమస్య తలెత్తిందని, ఈ సమస్య ఇదివరకే తాము ఆర్డీవోకు విన్నవించామని తెలిపారు. చివరకు వచ్చే సోమవారంలోగా సర్వే రిపోర్టును బహిర్గతం చేస్తామని ఆయన హామీవ్వడంతో దళితులు శాంతించి తమ ఆందోళనను విరమించారు.

కంది సబ్ స్టేషన్‌లో 14 మందికి క్రమబద్ధీకరణ

● కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కంది: కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ వారి కుటుబాల్లో వెలుగులు నింపాయి. సీఎం కేసీఆర్ విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కంది విద్యుత్ (ట్రాన్స్‌కో) 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో పని చేస్తున్న 14 మంది ఉద్యోగులు రెగ్యులర్ అయ్యారు. ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాకు చెందిన ఈ 14 మంది ఉద్యోగులు ఎనిమిది నుంచి 14 సంవత్సరాలుగా ఇక్కడే పని చేస్తున్నారు. ఉద్యోగ భద్రతతో పాటు తెలంగాణ రాష్ట్రం కోసం కూడా వీరంతా అనేక పోరాటాలు చేశారు. కంది సబ్‌స్టేషన్‌లో మొత్తం 22 మంది పని చేస్తుండగా ఏఈ ఎస్. ప్రకాశ్‌కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ ఎం.శివకుమార్ మినహా 20 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో ఆరుగురు మాత్రం సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తుండగా, వీరికి క్రమబద్ధీకరణ కాలేదు. ఈ విషయమై సోమవారం హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ వద్ద నిర్వహించిన ధర్నాకు వారు బయలుదేరి వెళ్లారు. అయితే క్రమబద్ధీకరించబడ్డ 14 మంది సిబ్బంది సంబురాలు జరుపుకుంటూ వారి కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉన్నారు. ఇందులో భాగంగానే సబ్‌స్టేషన్ వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి స్వీట్లను పంచిపెట్టారు. ట్రాన్స్‌కో కంది సబ్‌స్టేషన్‌లో ఔట్‌సోర్సింగ్‌లుగా పని చేస్తూ క్రమబద్ధీకరించబడిన 14 మందిలో జె.కిరణ్‌కుమార్, ఎన్.శివకృష్ణ, ఎ.రాజేందర్, బి.వెంకటేశ్, జి.లక్ష్మణ్, సీఎం వసంత్‌రావు, టి.అనంతయ్య, కె.బాలకృష్ణ, పి.సంగయ్య, ఎం.మోహన్, బి.భిక్షపతి, జి.మాణయ్య, బి.వెంకటేశం, వివేకానంద్‌రెడ్డి ఉన్నారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న క్రమబద్ధీకరణ పొందిన విద్యుత్ ఉద్యోగులు

అంబులెన్సులో గర్భిణీ ప్రసవం

హత్నూర: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు లేవంటూ ప్రసవం కోసం వచ్చిన గర్భిణిని పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు అక్కడి వైద్యులు. రాత్రి సమయంలో ఆందోళనకు గురైన కుటుంబీకులు అంబులెన్సులో ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గ మధ్యలోనే ప్రసవించిన వైనమిది. హత్నూర మండల పరిధిలోని గోవింద్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన హరిజన్ పోచమ్మ అనే గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో ఆదివారం సాయంత్రం కుటుంబీకులు హత్నూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది రాత్రి 7:30గంటల వరకు అవసరమైన చికిత్సలు అందించారు. ఆతర్వాత గర్భిణీ పోచమ్మను పరిశీలించిన వైద్య సిబ్బంది తల్లి కడుపులో శిశువు ముర్రు మింగినట్లు అనుమానం ఉందని, అవసరమైన సదుపాయాలు ఇక్కడ అందుబాటులో లేవని ఆమె కుటుంబీకులకు తెలిపారు. అంతే కాకుండా జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. ఆ సమయంలో ఏం చేయాలో తోచక గర్భిణీ కుటుంబీకులు 108 అంబులెన్సు వాహనంలో సంగారెడ్డి సమీపంలోకి చేరుకోగానే గర్భిణికి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108 సిబ్బంది అవసరమైన వైద్యం అందించగా, అంబులెన్సులోనే మహిళ ప్రసవించి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అక్కడ నుంచి నేరుగా జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తల్లి, బిడ్డను తీసుకెళ్లారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్లు కుటుంబీకులు పేర్కొన్నారు.

ట్రాన్స్‌కో కార్యాలయంలో కొలువుల సందడి

జోగిపేట: జోగిపేటలోని ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయంలో మంగళవారం కొలువుల సందడి నెలకొంది. ట్రాన్స్‌కోలో పనిచేస్తున్న కంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని సీఎం రెగ్యులరైజ్ చేయడంతో సందడి నెలకొంది. ఈ నేపథ్యంలో జోగిపేట డివిజన్ పరిధిలోని అందోలు, పాపాన్నపేట, నారాయణఖేడ్ సబ్ డివిజన్లలో పనిచేస్తున్న సుమారు 322 మంది కంట్రాక్ట్ ఉద్యోగుల విద్యార్హతలకు సంబంధించిన స్టడి సర్టిఫికేట్లను సోమవారం కార్యాలయంలో అధికారులు పరిశీలించారు. మంగళవారం, ఎమ్మెల్యే, బాబూమోహన్, ట్రాన్స్‌కో ఎస్ఈల చేతుల మీదుగా అభ్యర్థులకు రెగ్యులరైజేషన్ పత్రాలను అందజేస్తామని డీఈ శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ నాగరాజు, యూనియన్ నాయకులు కృష్ణదేవరాయలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అజాగ్రత్తతోనే రోడ్డు ప్రమాదాలు

• ఆర్టీసీ చీఫ్ పర్సనల్ మేనేజర్ వెంకటేశ్వరరావు



ప్రమాదరహిత వారోత్సవాల్లో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

సంగారెడ్డి అర్బన్: వాహనచోదకుల అజాగ్రత్తతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆర్టీసీ చీఫ్ పర్సనల్ మేనేజర్ వెంకటేశ్వరరావు అన్నారు. సంగారెడ్డిలోని ఆర్టీసీ డిపో గ్యారేజ్‌లో సోమవారం నిర్వహించిన ప్రమాదరహిత వారోత్సవాల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్టీసీలో ప్రయాణం ప్రజలకు శ్రేయస్కరమన్నారు. మద్యం తాగి వాహనాలను నడపరాదన్నారు. వాహనం నడిపేటప్పుడు డ్రైవర్ అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనచోదకులు తగు జాగ్రతలు పాటిస్తే రోడ్డుప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. పట్టణ సీఐ రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ నష్టాలో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించేందుకు డ్రైవర్లు సహకరించాలని కోరారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. ట్రాఫిక్ సీఐ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ డ్రైవర్ల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆయన కోరారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రఘునాథరావు మాట్లాడాతూ ఏటా జూలై, జనవరి నెలల్లో ప్రమాద రహిత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు వివరించారు. గతంతో పోలిస్తే ప్రమాదాలు తగ్గాయన్నారు. బాధ్యత, భద్రత కలిగిన సంస్థ ఆర్టీసీయేనని కొనియాడారు. ప్రమాద రహిత వారోత్సవాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్లను సన్మానించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్లు ఉపేందర్, సీఐ నవీన్‌యాదవ్, మెదక్, గజ్వేల్, సిద్దిపేట, నారాయణఖేడ్, జహీరాబాద్ డిపో మేనేజర్లు, ఆర్టీసీ టీఎంయూ నాయకులు శ్రీనివాసరెడ్డి, పీరయ్య, చంద్రశేఖర్, పల్లె కృష్ణమూర్తి, నవాజ్, సత్యనారాయణ, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల అదుపు

• అందుకు ఏడు కమిటీల ఏర్పాటు
• జిల్లాకు రాపిడ్ కప్
• అధికారులు, సిబ్బందికి శిక్షణ శిబిరాలు
• జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి



సమావేశానికి హాజరైన జిల్లా పోలీసు అధికారులు

సంగారెడ్డి రూరల్: జిల్లాలో సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలను అదుపు చేయనున్నామని ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సంగారెడ్డిలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో ఉపయోగించే నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని త్వరలో జిల్లాలో కూడా ప్రారంభించనున్నట్టు తెలిపారు. జిల్లాలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు హైదరాబాద్ రేంజ్ ఐజీ స్టీఫెన్ రవీంద్ర డిస్ట్రిక్ట్ స్టెబిలైజేషన్ ప్లాన్ అనే పేరుతో వివిధ జిల్లాల ఎస్పీలతో ఏడు కమిటీల ఏర్పాటు చేయనున్నారని వెల్లడించారు. ఈ కమిటీలు హైదరాబాద్‌లో అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేసి అదే తరహాలో జిల్లాల్లో కూడా అమలు చేయనున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా జేఆర్‌ఎంఎస్, సీడీఏటీ, రాపిడ్ కప్ తదితర నూతన అప్లికేషన్లు జిల్లాలకు తీసుకురానున్నట్టు పేర్కొన్నారు. దీనికి సంబంధించి పోలీసు అధికారులు, సిబ్బందికి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తామని ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో డీఎస్పీలు తిరుపతన్న, ఎన్.రవి, సీతారాం, యాదగిరిరాజు, ట్రాఫిక్ సీఐ సంజయ్‌కుమార్, ఎస్‌బీ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌బీ ఎస్ఐ దశరథ్, సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

సారూ.. మా మొర ఆలకించరూ!

ప్రజావాణికి తరలివచ్చిన బాధితులు

సమస్యలను పరిష్కరించాలని వినతులు

విన్నపాలను సత్వరమే పరిష్కరిస్తాం

జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు భరోసా



కలెక్టరేట్‌లో బాధితుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

సంగారెడ్డి రూరల్: సమస్యలను పరిష్కరించాలని పలు ప్రాంతాలకు చెందిన బాధితులు సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్‌కు వచ్చి మొరపెట్టుకున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ప్రజలు భారీగా తరలిరావడంతో కలెక్టరేట్ సందడిగా మారింది. అధికశాతం మహిళలు, వృద్ధులు, వికలాంగులు తమకు న్యాయం చేయాలని బారులు తీరడం గమనార్హం. సమస్యల పరిష్కారానికే తాము ఉన్నామని బాధితులకు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు భరోసా కల్పించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అందిన వినతుల్లో కొన్ని ఇలా ఉన్నాయి.

- తమ భూమిలోని పంటలను రెవెన్యూ అధికారులు దున్నేసి నష్టపరిచారని పటాన్‌చెరు మండలం భానూర్ గ్రామానికి చెందిన బోడ అంతయ్య, రామయ్య, మల్లయ్య జేసీకి ఫిర్యాదు చేశారు. దళితులమైన తమకు 40 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం బతుకుదెరువుకు సర్వే నెంబర్ 193లో 5ఎకరాల భూమి ఇచ్చిందన్నారు. వాటిని ఇప్పుడు దున్నేయడంతో తీవ్ర నష్టానికి గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు.
- 2009లో రాజీవ్ గృహకల్ప పథకం కింద ఇళ్ల కోసం డబ్బు కట్టినా తమకు ఇంతవరకు మాకు కేటాయించలేదని సంగారెడ్డికి చెందిన మంజుల, లక్ష్మి, పోచమ్మ, శశికళ, విఠల్, విజయ, సాయిలు మొరపెట్టుకున్నారు.
- వృద్ధాప్యంలో ఉన్న తమకు పించను అందజేసి ఆదుకోవాలని మొగుడంపల్లి మండలం గుడిమల్కాపూర్ గ్రామానికి చెందిన బాలప్ప, పెంటప్ప, తుక్కప్ప హత్నూర మండల కేంద్రానికి చెందిన జనబాయి విన్నవించారు.
- రహదారిని ఆక్రమించడంతో తమ ఇళ్లలోకి వెళ్లడానికి ఇబ్బందికరంగా మారిందని, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కొండాపూర్ మండలం మాల్కాపూర్ చింతల్ గ్రామానికి చెందిన గోపాల్, రాములు, విశ్వనాథం ఫిర్యాదు చేశారు.
- తనరర 20 ఎకరాల భూమిలో రెండెకరాలు విక్రయించానని, కొనుగోలుచేసిన వారు మొత్తం 20 ఎకరాలు అమ్మినట్టు నకిలీ పత్రాలు సృష్టించుకున్నారని, వారిపై చర్యలు తీసుకుని తన భూమిని ఇప్పించి న్యాయం చేయాలని అందోల్ మండలం తడ్మనూర్ గ్రామానికి చెందిన కె.పరమయ్య దీనంగా వేడుకున్నాడు.
- మునిపల్లి మండలం కంకోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని నర్రగట్టు గ్రామాన్ని ప్రత్యేక గ్రామంగా గుర్తించి సమస్యలను పరిష్కరించాలని ఆ గ్రామస్థులు కోరారు.
- పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం ఎదుటనున్న ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు సరైన బోధన లేక ఉన్న పది మంది విదార్థులు కూడా రావడం లేదని, నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని సంగారెడ్డికి చెందిన సలాముద్దీన్ ఫిర్యాదు చేశారు.
- రజాకార్ల కాలంలో ఇచ్చిన సర్వే నెంబర్ 58-47లోని రెండెకరాల భూమిని కొందరు ఆక్రమించారని రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని మొగుడంపల్లి మండలం మన్నాపూర్ గ్రామానికి చెందిన ఎల్లమ్మ అనే వృద్ధురాలు దీనంగా వేడుకుంది.
- రామాయంపేట ఎంపీడీవో కార్యాలయంలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న తాను 2009లో అనారోగ్యానికి గురై 3నెలలు విధులకు వెళ్లకపోవడంతో ఉద్యోగంలోంచి తీసివేశారని తన భార్య మృతి చెందిందని ఇద్దరు పిల్లలు ఉన్నారని కుటుంబాన్ని పోషించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, తనకు ఆ ఉద్యోగాన్ని ఇప్పించి ఆదుకోవాలని కవేలిషన్‌పూర్ మండలం తొగిట గ్రామానికి చెందిన యేసయ్య అనే వికలాంగుడు విన్నవించాడు.
- గ్రామంలో పందుల వీధుల్లో సంచరించడంతో దుర్వాసన వెదజల్లుతోందని, వాటి పెంపకానికి గ్రామ శివారులో రెండెకరాల స్థలాన్ని కేటాయించి ఉపాధి చూపాలని న్యాల్‌కల్ మండలం మామిడ్గి గ్రామానికి చెందిన ఎరుకల సంజీవ్ కోరాడు.
- సర్వే నెంబర్ 58-అ, 58-ఆలో 4.04 ఎకరాల భూమికి తమకు పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలని తహసీల్దార్ కార్యాలయంలో పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా పట్టించుకోవడం లేదని, తమకు వెంటనే అందేలా చేయాలని పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామానికి చెందిన సత్యానారాయణ ఆర్జీ పెట్టుకున్నాడు.
- తనకు చేతి కర్రలు ఇప్పించి ఆదుకోవాలని శంకరంపేట మండలం గొట్టిముక్కుల గ్రామస్థుడు, వికలాంగుడు ఉస్మాన్ ఆర్జీ పెట్టుకున్నాడు.
- హరితహారం కార్యక్రమాన్ని కొందరు గ్రామస్థులు అడ్డుకుంటున్నారని, ప్రభుత్వ భూమిలో మొక్కలు నాటేందుకు అనుమతులు ఇవ్వాలని కంది మండలం చెర్లగూడెం గ్రామానికి చెందిన చైతన్య యువజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, మాణిక్యం ఆర్జీ పెట్టుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపి, సత్వరమే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఆర్వో రఘురాంశర్మ, ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి మోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తాం

• ప్రజావాణిలో బాధితులకు ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి హామీ



బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ

సంగారెడ్డి రూరల్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో బాధితులు ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డికి విన్నవించుకున్నారు.

- జోగిపేటకు చెందిన కొందరు వ్యక్తులు తమ పొలంలోకి చొరబడి మద్యం సేవించేందుకు యత్నించగా, అడ్డుకున్న ట్రాక్టర్ డ్రైవర్‌పై దాడి చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని అందోల్ మండలానికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు.
- తమకు సంబంధించిన పొలంలో కొందరు అక్రమంగా కాల్వలను తవ్వారని, ఇదేమిటని ప్రశ్నిస్తే బెదిరింపులకు గురిచేస్తున్నట్టు ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు.
- తనకు భూమిని విక్రయించి ఇస్తానని డబ్బు తీసుకుని మోసగించాడని, సదరు వ్యక్తపై ప్రకారం చర్యలు తీసుకుని న్యాయం చేయాలని పటాన్‌చెరు మండలానికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు. బాధితుల సమస్యలు తెలుసుకున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి వారి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు.

డయల్ యువర్ ఎస్పీలో ఫిర్యాదులు

డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల పలువురు బాధితులు ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డికి ఫోన్‌లో ఫిర్యాదులు చేశారు. ఇందులో జిల్లాలోని పలు గ్రామాల నుంచి ఐదుగురు ఫిర్యాదు చేయగా వారి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత స్టేషన్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

లక్ష్యానికి చేరువలో హరితహారం

పటాన్‌చెరు: పోలీసు హరితహారం లక్ష్యానికి చేరువలో ఉందని ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం పటాన్‌చెరు మండలం రుద్రారం ఎంఎస్ఎన్ పరిశ్రమ ఆవరణలో పోలీసులు, ఉద్యోగులు, కార్మికులు సంయుక్తంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారాన్ని సామాజిక ఉద్యమంలా చేపట్టాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఇప్పటికే 60వేల మొక్కలను నాటామన్నారు. త్వరలోనే మిగతావి పూర్తిచేస్తామన్నారు. పోలీసుశాఖ పిలుపుమేరకు పరిశ్రమలు, విద్యాసంస్థలు మొక్కలు నాటి కాపాడేందుకు ముందుకురావడం అభినందనీయమన్నారు. ఎంఎస్ఎన్ ఫార్మా వైస్ ప్రెసిడెంట్ జీవన్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పటాన్‌చెరు సీఐలు ప్రభాకర్, శ్రీనివాస్ నాయుడు, ఎస్ఐలు, పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.



నాటిన మొక్కకు నీరు పోస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

జిల్లాకు సాఫ్ట్ కళ!

సాఫ్ట్‌వేర్ కంపెనీల ఏర్పాటుకు భూసేకరణ

వెయ్యి ఎకరాలను సమీకరించాలి

జిల్లా రెవెన్యూ శాఖకు ప్రభుత్వ ఆదేశం

అసైన్డ్ భూముల రైతులతో అధికారుల చర్చ

ఆంధ్రజ్యోతి, సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున సాఫ్ట్‌వేర్ సంస్థలు ఏర్పాటు కానున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు ఆనుకుని ఉండడంతో ఈ జిల్లా సాఫ్ట్‌వేర్ సంస్థల ఏర్పాటుకు అనువుగా ఉందని ప్రభుత్వం భావించింది. అందులో భాగంగానే హైదరాబాద్ శివారులోని రామచంద్రాపురం మండలంలో వెయ్యి ఎకరాల స్థలాన్ని చూపాలని టీఎస్ఐఐసీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి సంగారెడ్డి ఆర్డీవోకు ఆదేశాలందాయి. వెంటనే రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి రెండు పర్యాయాలు రైతులతో మాట్లాడి అసైన్డ్ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ఒప్పించగలిగారు. సంగారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రాపురం తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి సోమవారం రైతులతో సమావేశమై సంతకాలు సేకరించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ శివారు ప్రాంతం, రామచంద్రాపురం మండలంలోని కొల్లూరు, ఉస్మాన్‌నగర్ గ్రామాల్లో సాఫ్ట్‌వేర్ సంస్థల ఏర్పాటుకు వెయ్యి ఎకరాల భూమిని సమీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందడంతో రెవెన్యూ అధికారులు రెండు వారాలుగా ఆయా గ్రామాల్లోని రైతులతో తరచూ సమావేశమై వారి నుంచి అసైన్డ్ భూమిని వెనక్కి తీసుకునేందుకు ప్రయత్నాలు చేశారు. అందుకు ప్రతిగా పరిహారం చెల్లిస్తామని రైతులను ఒప్పించేందుకు అధికారులు శాయశక్తులా కృషి చేశారు. కొల్లూరు, ఉస్మాన్‌నగర్ గ్రామాల్లో ఎకరా భూమి ధర బహిరంగ మార్కెట్లో రూ.4కోట్ల నుంచి 5కోట్లు పలుకుతున్నది. అయితే ఈ గ్రామాల్లో అసైన్డ్ భూమి పొందిన రైతులు తిరిగి ప్రభుత్వానికి ఇవ్వాలంటే ఎకరాకు కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేశారు. అధికారులు ముందుగా ఎకరాకు రూ.25లక్షలు ఇస్తామంటూ రైతులను ఒప్పించే ప్రయత్నం చేశారు. ఈ ప్రతిపాదనను రైతులు వ్యతిరేకించారు. దాంతో సంగారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి సోమవారం కొల్లూరులోని ప్రభుత్వ సర్వే నంబరు 203 లోని రైతులను తహసీల్దార్ కార్యాలయానికి పిలిపించుకుని చర్చించారు. రైతులు ఎకరా అసైన్డ్ భూమికి కోటి రూపాయలు ఇవ్వాలని పట్టుపట్టారు. ఈ దశలో అధికారులు కల్పించుకుని రామచంద్రాపురం మండలంలో 1978 ప్రభుత్వ భూములు కేటాయించరాదని సమైక్య రాష్ట్రంలో ప్రభుత్వం జీవో జారీ చేసిందని, ఈ జీవో ప్రకారం రైతులకు భూములు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమంటూ రైతులను సుతిమెత్తగా హెచ్చరించారు. అంతేగాక భూములు తిరిగి ఇవ్వకపోతే నిబంధనల ప్రకారం ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా తీసుకుంటామని అధికారులు స్థానికంగా ఉన్న కొందరు నాయకుల ద్వారా హెచ్చరికలు కూడా జారీ చేయించారు. దీంతో రైతులు కాస్త తగ్గడంతో అధికారులు కూడా పరిహారాన్ని కూడా పెంచి ఒప్పించగలిగారు. చివరకు అధికారులు ప్రతిపాదించిన ఎకరాకు రూ.35లక్షలు, అర్హులైన వారికి డబుల్ బెడ్ ఇళ్ల ప్రతిపాదనకు రైతులు అసైన్డ్ భూములను ప్రభుత్వానికి ఇవ్వడానికి అంగీకరించారు. వెంటనే 203 సర్వే నంబరులోని 94 మంది రైతులు తమ భూములు ప్రభుత్వానికి తిరిగి ఇవ్వడానికి అంగీకరిస్తున్నట్టు ఒప్పందపత్రంపై అధికారులు సంతకాలు తీసుకున్నారు. ఈ పత్రంపై ఆర్డీవో, తహసీల్దార్ కూడా సంతకాలు చేశారు.

పరిహారంలో వ్యత్యాసంపై రైతుల ఆగ్రహం

రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో అధికారులు వ్యాపార ధోరణితో చాకచక్యంగా వ్యవరిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్‌పల్లి నుంచి అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్)కు అనుసంధానం చేస్తున్న రేడియల్ రోడ్డు నం.30 ఎక్స్‌టెన్షన్‌లో భూములు కోల్పోతున్న రామచంద్రాపురం మండలం ఉస్మాన్ నగర్ రైతులకు అధికారులు ఎకరాకు రూ.25 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించారు. ఉస్మాన్‌నగర్‌లో ఎకరా భూమి ధర బహిరంగ మార్కెట్‌లో రూ.5 నుంచి 6 కోట్ల ధర పలుకుతున్నది. ఉస్మాన్‌నగర్‌లో అసైన్డ్ భూమిని రోడ్డు నిర్మాణం కోసం ఇచ్చిన రైతులు నష్టపరిహారం విషయంలో నష్టపోయామన్న అభిప్రాయం అక్కడి రైతులు వ్యక్తం చేస్తున్నారు. తెల్లాపూర్ నుంచి ఓఆర్ఆర్‌కు అనుసంధానం చేస్తూ ఏర్పాటు చేయనున్న మరో రేడియల్ రోడ్డు నం.7 ఎక్స్‌టెన్షన్‌లో భూములు కోల్పోతున్న రైతులకు మరో రేటు చెల్లించడానికి అధికారులు చర్చిస్తున్నట్టు తెలుస్తున్నది. రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో అధికారులు వ్యత్యాసాలు చూపడంపై బాధిత రైతులు పెదవి విరుస్తున్నారు.

ఉన్న ఎకరం కూడా లాక్కుంటారా?

-టీడీపీ మండల అధ్యక్షుడు మహిపాల్‌గౌడ్

దళితులకు మూడెకరాల భూమి దేవుడెరుగు.. ఉన్న ఎకరం కూడా లాక్కుంటారా అంటూ టీడీపీ మండల అధ్యక్షుడు మహిపాల్‌గౌడ్ మండిపడ్డారు. మూడేళ్లు పూర్తయినా టీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి వరకు మండలంలో ఎకరం భూమి కూడా ఇవ్వలేదన్నారు. దళితులు, పేద రైతుల వద్దున్న 20గుంటలు, ఎకరా భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవడం దారుణమన్నారు. పరిహారం ఎన్ని రోజులు ఉంటుందని ఆయన ప్రశ్నించారు. రైతులను ప్రలోభాలకు గురిచేసి, భూములను లాక్కోవాలని చేస్తే ఊరుకునేది లేదని మహిపాల్‌గౌడ్ హెచ్చరించారు.

భూమికి పచ్చని రంగేసినట్టు!

పచ్చదనంతో కాలనీలకు కళ

పటాన్‌చెరులో ఏపుగా పెరిగిన చెట్లు

పదేళ్ల కిత్రం నాటిన కాలనీలవాసులు

పరిశ్రమల సహకారంతోనే పచ్చదనం



పటాన్‌చెరు ఎంపీపీ కార్యాలయంలో విస్తరించిన పచ్చదనం

పటాన్‌చెరు: పర్యావరణ పరిరక్షణకు ప్రజల్లో క్రమంగా అవగాహన పెరుగుతోంది. పట్టణికీకరణ నేపథ్యంలో అంతరించుకుపోతున్న పచ్చదనంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. మొక్కలను పెంచి చెట్లుగా అభివృద్ధి చేయడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని ప్రభుత్వం, పర్యావరణ ప్రేమికులు పేర్కొంటున్నారు. ఈ మాటనే పటాన్‌చెరు పట్టణంలోని పలు కాలనీలకు వేదవాక్కయింది. పలు కాలనీల్లో పదేళ్ల కిత్రం నాటిన మొక్కలు నేడు ఏపుగా పెరిగి పచ్చదనాన్ని పరిచాయి. కాలుష్యం ఎక్కువగా ఉండే పారిశ్రామికవాడల్లో పెద్ద ఎత్తున మొక్కలను పెంచడంలో అధికారులు విజయవంతమయ్యారు. పటాన్‌చెరు మండలం పాషమైలారం పారిశ్రామిక వాడలో మొక్కలు ఏపుగా పెరిగిన చెట్లుగా మారి, కనివిందు చేస్తున్నాయి. టీఎస్ఐఐసీ ఆధ్వర్యంలో నాటిన వేలాది మొక్కలను ట్రీగార్డులు పెట్టి సంరక్షించడంలో విజయం సాధించారు. నాటిన మొక్కల్లో నూటికి 99శాతం చెట్లుగా ఎదిగాయి. రోడ్ల డివైడర్ మధ్య, రహదారులకు ఇరుపక్కల ఏపుగా పెరిగిన చెట్లు సమీప భవిష్యత్తులో భారీ వృక్షాలుగా ఎదగనున్నాయి. దీంతోపాటు ఖాళీ స్థలాల్లో వేల సంఖ్యలో మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. పారిశ్రామికవాడలో దట్టంగా పెరిగిన చెట్లతో కాలుష్యం తగ్గుముఖం పట్టిందని చెబుతున్నారు. నాటిన ప్రతి మొక్కకూ ట్రీగార్డులు ఏర్పాటు చేసి, నిత్యం నీరుపోసి సంరక్షించడంతోనే వృక్షాలుగా ఎదిగాయని టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ రేవతీ భాయ్ తెలిపారు.

కాలనీల్లో విస్తరిస్తున్న పచ్చదనం

చెట్ల పెంపకంపై కాలనీల్లోనూ అవగాహన పెరిగింది. అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలోని హెచ్ఎంటీ కాలనీలో ఏపుగా పెరిగిన చెట్లును చూస్తే మనస్సు పులకించిపోతుంది. కాలనీ సంక్షేమ సంఘం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పదేళ్ల కాలంలో వందలాది మొక్కలను చెట్లుగా మార్చారు. చుట్టూ చెట్లు ఉండడంతో కాలనీల్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. తాజాగా ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని మొక్కలు నాటి పచ్చదనం కోసం నిత్యం కృషి చేస్తున్నారు.

హెచ్ఎంటీ కాలనీతో పాటు రాఘవేంద్రకాలనీ, సాయిభగవాన్‌కాలనీ, నవ్యనగర్, శ్రీకృష్ణదేవరాయ కాలనీ, జయలక్ష్మిలనీల్లో పెద్ద ఎత్తున చెట్లను పెంచారు. పటాన్‌చెరు పట్టణంలోని ఎంపీపీ కార్యాలయం మినీ పార్కును తలపిస్తోంది. ఏపుగా పెరిగిన చెట్లతో పాటు గాంధీ విగ్రహం చుట్టూ రెండువేల గజాల్లో ఏర్పాటు చేసిన లాన్, చెట్లతో గడ్డి తివాచీ పరిచినట్లు కనివిందు చేస్తోంది. శాంతినగర్, శ్రీనగర్ కానీలల్లోనూ భారీ సంఖ్యలు చెట్లు ఏపుగా పెరిగి పచ్చగా కళకళలాడుతున్నాయి. దశాబ్దాకాలం పర్యావరణవేత్త చిదంబరం చొరవతో నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా పెరిగాయి. అప్పట్లో ఓల్టాస్, ఏసియన్‌పేయింట్స్ పరిశ్రమలు మొక్కలకు ట్రీగార్డులను సరఫరా చేశాయి. పట్టణంలోని సాకి చెరువు కట్టపై గతేడాది హరితహారంలో నాటిన మొక్కలు నేడు ఏపుగా ఎదిగి కనువిందు చేస్తున్నాయి.

ధర్నాలతో దద్దరిల్లిన సంగారెడ్డి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పీఎస్ఎంఎల్ కార్మికులు

సంగారెడ్డి టౌన్/రూరల్: ధర్నాలతో సోమవారం సంగారెడ్డి దద్దరిల్లింది. వివిధ సంఘాల నాయకులు తమ డిమాండ్లను నెరవేర్చాలని కలెక్టరేట్, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట బైఠాయించారు. రైతు సంఘం, హచ్ఎంఎస్, సీఐటీయూల నాయకులు ఈ ధర్నాల్లో పాల్గొన్నారు. డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో డీలర్ల అసోసియేషన్ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరహార దీక్షలు చేపట్టారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఇన్‌పుడ్ సబ్సిడీని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సదాశివపేట ప్రియదర్శిని స్పిన్నింగ్ మిల్ కార్మికుల సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని హెచ్ఎంఎస్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కాగా జిల్లాలోని కార్మికుల సమస్యలతో పాటు వీఏవోలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని సీఐటీయూ నాయకులు ధర్నా చేశారు. అదే విధంగా రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు రూ.30 వేలు అందించాలని డిమాండ్ చేస్తూ రేషన్ డీలర్లు అసోసియేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరహార దీక్ష చేపట్టారు.

కాంగ్రెస్ శ్రేణుల ముందస్తు అరెస్టులు

సంగారెడ్డి టౌన్: సిరిసిల్ల జిల్లా నేరెళ్ల సభకు వెళ్లేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ నేతలను పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టు చేశారు. సంగారెడ్డి, నారాయణఖేడ్, జహీరాబాద్, పటాన్‌చెరు, సదాశివపేట తదితర పట్టణాల్లో కాంగ్రెస్ శ్రేణులను సోమవారం సాయంత్రం వరకు పోలీస్‌స్టేషన్‌లో ఉంచుకుని సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ నాయకులు బర్ల బిక్షపతి, కసిని రాజు, సంజీవ్‌కుమార్, నవాజ్, కసిని శ్రీకాంత్, లక్ష్మణ్, తయ్యబ్ తదితరులతో కలిపి 15 మందిని అరెస్టు చేసి పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జహీరాబాద్‌లో మునిసిపల్ మాజీ చైర్మన్ సుభాష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు 20 మందిని అరెస్ట్ చేశారు. నారాయణఖేడ్‌లో ఎంపీపీ సంజీవరెడ్డితో పాటు 22 మందిని, కంగ్టిలో 20 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పటాన్‌చెరులో కార్పొరేటర్ శంకర్‌యాదవ్, నర్సింహారెడ్డితో పాటు 10 మందిని, అమీన్‌పూర్‌లో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు 60 మందిని అరెస్టు చేశారు. సదాశివపేటలో మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, టీజేఆర్ యువసేన నియోజకవర్గ అధ్యక్షుడు అవినాష్, కౌన్సిలర్లు అరుణ్‌కుమార్, శ్రీశైలంలతో పాటు 8 మంది కాంగ్రెస్ శ్రేణులను అరెస్ట్ చేశారు. సొంత పూచీకత్తుపై సాయంత్రం విడుదల చేశారు.

నీటి వ్యాపారాన్ని అరికట్టాలి

- **బహిరంగ వేలంతోనే బల్దియా దుకాణాలను కేటాయించాలి**
- **పేట మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ల డిమాండ్**

సదాశివ పేట: నీటి వ్యాపారాన్ని అరికట్టాలని కౌన్సిర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక నిర్వహించిన మున్సిపల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య చైర్‌పర్సన్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కౌన్సి లర్లు మాణిక్‌రావు, అరుణ్‌కుమార్, వాజీద్, మేఘనరాజు మాట్లాడుతూ పట్టణ పరిధిలోని కొన్ని వాటర్‌ప్లాంట్ల నుంచి నిత్యం 20వేల లీటర్ల సామ ర్థ్యమున్న ట్యాంకర్ల ద్వారా నీరు తరలిపోతోందని ఆరోపించారు. బిందెడు నీటికోసం పట్టణ ప్రజలు ఎన్నో తంటాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు జోక్యం చేసుకుని తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం కౌన్సిలర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ దుకాణాలు బినామీల చేతుల్లోనే ఉన్నాయన్నారు. 2010 నుంచి అధి కారులు గడువు పెంచుకుంటూ పోవడమేమిటని ప్రశ్నించారు. ఈ సారి తప్పకుండా బహిరంగ వేలంతోనే దుకాణాలను కేటాయించాలని అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. అనంతరం ఎజెండాలో పొందుపర్చిన 15అంశా లను మెజార్టీ కౌన్సిలర్లు ఆమోదించినట్టు ప్రకటించి చైర్‌పర్సన్ విజయలక్ష్మి సమావేశాన్ని ముగించారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పట్నం విజయలక్ష్మి

సినిమాలు

పటాన్‌చెరు	
ఎస్ఎస్‌వీ	నిన్నుకోరి
రుక్మిణి	ఫిదా
రామచంద్రాపురం	
సంగీత	ఫిదా
జ్యోతి	ఫిదా
సదాశివపేట	
జ్యోతి	ఫిదా
మహేశ్వరి	గౌతమ్‌నంద
బొల్లారం	
జ్యోతి	గౌతమ్‌నంద
సంగారెడ్డి	
నటరాజ్	గౌతమ్‌నంద
రుక్మిణి	ఫిదా
సితార	నిన్నుకోరి
జోగిపేట	
శ్రీవెంకటేశ్వర	ఫిదా

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

గుమ్మడిదల: కొంత కాలంగా ట్రాన్స్‌కోలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న గుమ్మడిదల సబ్‌స్టేషన్ విద్యుత్ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేయడంతో సంబరాలు జరుపుకొని సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి పలువురుకి స్వీట్లను పంపిణీ చేశారు. సోమవారం 132/133కేవీ సబ్‌స్టేషన్‌లో గుమ్మడిదల మండల టీఆర్ఎస్ నాయకులతో కలిసి కార్మికులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. 132/133కేవీ సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్న 11 మందిని పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించినట్లు తెలిపారు. కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, మూడుచింతల నరేందర్‌రెడ్డి, కుమార్ గౌడ్, బాలకృష్ణారెడ్డి, దేవేందర్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రవీణ్ రెడ్డి విద్యుత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలి

● ఎమ్మెల్సీ వి.భూపాల్‌రెడ్డి




పదవీ విరమణ చేస్తున్న ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న భూపాల్‌రెడ్డి

రామచంద్రాపురం: విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో అధ్యాపకులు బోధన కొనసాగించాలని మెదక్ ఎమ్మెల్సీ వి. భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం పట్టణంలోని వి.గీతా భూపాల్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాంత రమాబాయి పదవీ విరమణ సందర్భంగా కళాశాలలో వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ కళాశాలలకు వన్నె తీసుకురావాలని సూచించారు. తన సొంత నిధులతో నిర్మించిన గీతా భూపాల్‌రెడ్డి కళాశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించడానికి నిరంతరం తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కాంతరమాభాయి దంపతులకు ముఖ్య అధితులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, ఎంపీపీ, టీఆర్ఎస్ నాయకులు, లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశం, డీఐవో కిషన్, పలు కళాశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

'వీరారెడ్డి చేసిన సేవలు మరువలేనివి'

గుమ్మడిదల: కానుకుంట ప్రధానోపాధ్యాయుడు వీరారెడ్డి చేసిన సేవలు మరువలేనివని, పదవీ విరమణ చేసినా వారు ఆరోగ్యంగా ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సీజేఆర్ ట్రస్టు అధినేత చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, గుమ్మడిదల తాహసీల్దార్ గోపాల్ అన్నారు. సోమవారం గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న వీరారెడ్డి పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ముందుగా వీరారెడ్డి దంపతులను పాఠశాల యాజమాన్యంతో పాటు పలువురు సన్మానించి సత్కరించారు. వీరారెడ్డి చేసిన సేవలు మరవలేనివని ఎప్పుడు గుర్తి ఉంటాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక, ఉపసర్పంచ్ బార్గవిచారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వీరారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు తదితరులు

ప్రజా అవసరాలను తీర్చేలా ప్రభుత్వ పాలన

● ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం: రాష్ట్రంలో ప్రజా అవసరాల మేరకు సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని, గొర్రెల పెంపకంతో గొల్లకుర్మల జీవన ప్రమాణాల్లో ఆర్థిక వృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం జిన్నారం మండలం కొడకంచిలో గొల్లకుర్మలకు గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలు, వర్గాలకు అతీతంగా సీఎం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. గొర్రెల పెంపకంతో ఆర్థిక ఎదుగుదల జరుగుతుందన్నారు. కొడకంచి పాఠశాల వద్ద ప్రహరీ నిర్మాణానికి 20 లక్షలు మంజూరు చేశామని, త్వరలోనే పనులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌రెడ్డి, పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పనగేశ్‌యాదవ్, ఆత్మకమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్, సర్పంచ్ గోపమ్మ, ఎంపీటీసీ కృష్ణ పాల్గొన్నారు.

మొక్కలు నాటేందుకు ముందుకు రావాలి

పటాన్‌చెరు: హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం పాషమైలారం పారిశ్రామిక వాడ లోని కిర్బి పరిశ్రమలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయా పరిశ్రమల యాజమాన్యాలు తమ పరిశ్రమల ప్రాంగణాల్లో మొక్కలు నాటి వాటిని పెద్ద వృక్షాలుగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిర్బి పరిశ్రమ సీఈవో రాజు ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఆత్మ కమిటీ చైర్మన్ గడీల కుమార్ గౌడ్, పరిశ్రమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జక్క శ్రీశైలం సేవలు మరువలేనివి

ప్రభుత్వ పాఠశాలలో సహాయకుడిగా అనేక సంవత్సరాల పాటు అంకిత భావంతో పనిచేసిన జక్క శ్రీశైలం సేవలు మరువలేనివని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పదవీ విరమణ చేసిన శ్రీశైలం దంపతులను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయులు నిర్వహించిన సన్మాన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనంత్‌రెడ్డి, ఎంఈవో రాథోడ్, ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నాయి.



శ్రీశైలం సన్మాన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ధర్నాకు వెళ్తున్న కాంగ్రెస్ నేతల అరెస్టు

పటాన్‌చెరు: జాతీయ కాంగ్రెస్ నాయకురాలు మీరాకుమార్ నిర్వహించిన చలో సిరిసిల్ల కార్యక్రమానికి వెళ్తున్న పటాన్‌చెరు, అమీన్‌పూర్ కాంగ్రెస్ నాయకులను పోలీసులు సోమవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. అమీన్‌పూర్ నుంచి బయలుదేరబోతున్న కాంగ్రెస్ నాయకుడు, సర్పంచ్ కాట శ్రీనివాస్‌గౌడ్‌తో సహా సుమారు 50మంది కార్యర్తలను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. పటాన్‌చెరు పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కార్పొరేటర్ శంకర్‌యాదవ్‌ను అరెస్ట్ చేశారు. మధ్యాహ్నం తరువాత వ్యక్తిగత పూచీకత్తుపై అరెస్ట్ అయిన నాయకులను విడుదల చేశారు.

గుమ్మడిదలలో

గుమ్మడిదల: సిరిసిల్ల జిల్లాలో జరిగే కాంగ్రెస్ పార్టీ ధర్నాకు వెళ్తున్న మండల కాంగ్రెస్ ఎంపీపీ ఉపాధ్యక్షుడు సురభి నాగేందర్‌గౌడ్, మద్ది వీరారెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, జైశంకర్‌గౌడ్, నాయకులను గుమ్మడిదల చెక్‌పోస్టు వద్ద అదుపులోకి తీసుకొని, అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుతో విడుదల చేసినట్లు గుమ్మడిదల ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు.

అరెస్టులు దారుణం

- జిల్లా సోషల్ మీడియా చైర్మన్ అనిల్‌రెడ్డి

జిన్నారం: సిరిసిల్లలో కాంగ్రెస్ సభకు అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడటం దారుణమని కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా చైర్మన్ అనిల్‌రెడ్డి అన్నారు. సోమవారం బొల్లారంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో దళితులపై ప్రభుత్వం, పోలీసులు జరిపిన దాడి ఘటన బాధితుల పరామర్శకు వెళ్లే వారిని అరెస్టు చేయడం తగదన్నారు. సభ నిర్వహణకు అనుమతి ఇవ్వకుండా నాయకులను అరెస్టులు చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని అనిల్‌రెడ్డి మండిపడ్డారు.

డిగ్రీ కాలేజీలో హరితహారం

జోగిపేట: పట్టణంలోని నెహ్రూ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్పోర్ట్స్ స్టేడియం ఆవరణలో సుమారు 200 మొక్కల్ని విద్యార్థులు, ముఖ్యంగా ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు నాటారు. మెప్మా పీడీ, అందోలు-జోగిపేట నగర పంచాయతీ ఇన్‌చార్జి కమిషనర్ అంబదాస్ రాజేశ్వర్, ఎంపీడీవో కరుణశీల మొక్కలను నాటి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు కిష్టయ్య, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.వీ. రావు, వైస్ ప్రిన్సిపల్ అల్లంరెడ్డి, ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ వెంకటేశం, అధ్యాపకులు పాల్గొన్నారు.

మండల యువజన సంఘాల ఆధ్వర్యంలో హరితహారం

జిన్నారం: మండల యువజన సంఘాల ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. సోమవారం రాళ్లకత్వ తండా వద్ద రహదారికి ఇరువైపులా యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అదేవిధంగా ఇటీవల నాటిన మొక్కలకు నీరు పోశారు. ఇతర గ్రామాల్లోనూ యువజన సంఘాల ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మండల సమితి అధ్యక్షుడు ఆది రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో వివిధ యువజన సంఘాలకు చెందిన యువజనులు అశోక్‌చారి, వీరేశం, కరుణాకర్‌గౌడ్, మోహన్, ప్రదీప్, రమేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఆన్‌లైన్‌లో పౌరసేవలు

జోగిపేట: అందోలు-జోగిపేట నగర పంచాయతీకి సంబంధించిన పౌరసేవలను ఆగస్టు 1 (మంగళవారం) నుంచి ఆన్‌లైన్‌లో పొందవచ్చని ఇన్‌చార్జి కమిషనర్ అంబదాస్ రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. 23 రకాలైన పౌరసేవలకు సంబంధించిన ఫిర్యాదులతో పాటు, ఆన్‌లైన్‌లోనే ఆస్తి పన్ను తదితర చెల్లింపులను కూడా చేసుకోవచ్చన్నారు. ఈ మేరకు గూగుల్ ప్లేస్టోర్‌లో అందోలు-జోగిపేట నగర పంచాయతీ అని టైప్‌చేసి మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

● మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ ●టీడీపీ నుంచి పలువురు బీజేపీలో చేరిక

గుమ్మడిదల: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ ప్రధాని మోదీ నాయకత్వానికి మద్దతుగా నిలవాలని పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గిద్దె రాజు అన్నారు. సోమవారం గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో టీడీపీ నుంచి 30 మంది కార్యకర్తలు బీజేపీలో చేరారు. నందీశ్వర్‌గౌడ్, గిద్దె రాజు, మండల పార్టీ అధ్యక్షుడు నర్సంపల్లి రాజరెడ్డి వీరికి పార్టీ కండువా వేసి అహ్వానించారు. ముందుగా గ్రామంలోని పార్టీ కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీకి కులమతాలు లేవని అందరినీ సమానత్వంగా చూడటమే పార్టీ ఉద్దేశమన్నారు. ఓట్ల కోసం కులాలను విడదీసి రాజకీయాలు చేయడం కాంగ్రెస్ పార్టీ సంస్కృతి అన్నారు. రాష్ట్రం లో సీఎం కేసిఆర్ మోస పూరిత వాగ్దానాలు చేస్తూ ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికలో పటాన్‌చెరు నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.



నందీశ్వర్ సమక్షంలో చేరుతున్న కార్యకర్తలు

దుర్గంధం నడుమ వ్యవసాయం చేసేదెట్లా?

● పీఏసీఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి మండిపాటు

రామచంద్రాపురం: దుర్గంధం నడుమ రైతులు వ్యవసాయం ఎలా చేస్తారంటూ తెల్లాపూర్ పీఏసీఎస్ చైర్మన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి అధికారులపై మండిపడ్డారు. ఉస్మాన్‌నగర్ గ్రామ రైతులు రాజలింగం, సోమయ్య, సుభాన్‌రెడ్డి, శ్రీశైలం, నర్సింహులు, విఠలయ్య, శ్రీనివాస్ తదితరులు గ్రామంలోని ముప్పా అనే నిర్మాణ సంస్థ కూలీల కోసం నిర్మించిన మరుగుదొడ్ల నుంచి ప్రవహిస్తున్న మురుగునీరు తమ వ్యవసాయ భూముల్లోకి ప్రవహించడంతో దుర్గంధం వస్తోందని, దీంతో వ్యవసాయ పనులు చేయలేకపోతున్నామంటూ సోమవారం బుచ్చిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై పలు మార్లు సర్పంచ్ కల్పనశ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లిన స్పందన కరువైందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. బుచ్చిరెడ్డి రైతులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని మురుగునీటి ప్రవాహాన్ని గుర్తించారు. అధికారులకు ఫోన్ చేసి జాతీయ నిర్మల్ పురస్కార్, శుభ్రం అవార్డులు పొందిన గ్రామంలోనే పారిశుధ్య నిర్వహణ క్రమంగా లేకపోవడం ఏమిటంటూ మండిపడ్డారు. దుర్గంధం ద్వార రైతులు అనారోగ్యాం బారిన పడుతున్నారని వ్యవసాయ భూముల్లో మురుగు నీరు చేరకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

స్వచ్ఛభారత్..! అంటే ఇదేనా?

● గ్రామాల్లో వృథాగా చెత్త సేకరణ రిక్షాలు ● సిద్దాపూర్‌లో కల్లు రవాణాకు వినియోగిస్తున్న వైనం ● పట్టించుకోని కార్యదర్శులు

సదాశివపేట రూరల్/సంగారెడ్డి రూరల్: సదాశివపేట, సంగారెడ్డి మండలాల్లో స్వచ్ఛభారత్-స్వచ్ఛ తెలంగాణ నవ్వుల పాలవుతున్నది. సంపూర్ణ పారిశుధ్య నిర్వహణలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయితీలకు మంజూరు చేసిన చెత్త సేకరణ రిక్షాలు మండలంలోని పలు గ్రామాల్లో నిరుపయోగంగా పడి ఉండగా మరి కొన్ని గ్రామాల్లో స్వయానా ప్రజాప్రతినిధులే తమ వ్యక్తిగత అవసరాలకు చెత్త రిక్షాలను వినియోగించుకుంటున్నారు. సాధారణమైన పనులకు ఈ చెత్త రిక్షాలను వాడుకుంటే పరవాలేదేమో గానీ ఏకంగా కల్లు డబ్బాలను రవాణా చేసేందుకు వాడుతుండడం చూస్తుంటే గ్రామ పాలన సవ్యంగా సాగేలా చూడాల్సిన గురుతర బాధ్యత కలిగిన పంచాయితీ కార్యదర్శులు తమ విధులను ఏ రీతిలో నిర్వర్తిస్తున్నారో ఇట్టే అవగతమవుతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణాలోపం, పాలకుల ఉదాసీనత కారణంగా గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు తమ ఇష్టారీతిన విధులను కొనసాగిస్తున్నారనడానికి ఇలాంటి దృశ్యాలే నిదర్శనం

సదాశివపేట మండలంలో

సదాశివపేట మండలంలో మొత్తం 26 గ్రామ పంచాయితీలు ఉండగా అన్ని గ్రామాల్లో తడి-పొడి చెత్త సేకరణకు ప్రభుత్వం 66 రిక్షాలను మంజూరు చేసింది. పెద్దాపూర్ గ్రామంలో స్వచ్ఛభారత్ మిషన్ (గ్రామీణ) తెలంగాణ పేరుతో ఉన్న చెత్త సేకరణ రిక్షాలు వృథాగా పడి ఉండగా మరో గ్రామంలో ఏకంగా చెత్త సేకరణ రిక్షాల్లో కల్లు డబ్బాలను (సీసా)లను రవాణా చేయడం గమనార్హం.

సంగారెడ్డి మండలంలో

గ్రామాల్లో చెత్తను సేకరించేందుకు రూరల్ వాటర్ సర్వీస్ (ఆర్‌డబ్ల్యూఎస్) శాఖ వారు వెయ్యి కుటుంబాల జనాభాకు ఒక రిక్షా చొప్పున అందజేశారు. తాళ్లపల్లి గ్రామానికి రెండు రిక్షాలను ఏడాది క్రితం పంపిణీ చేశారు. చెత్త రిక్షాలు ఎనిమిది నెలలుగా ఆలయంలోనే ఉంచడంతో గ్రామంలో రోడ్డు పైన, ఇళ్ల ఎదుట, మురుగు కాలువల్లో చెత్తా చెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని ఇళ్లలోకి దోమలు రావడంతో రాత్రివేళల్లో నిద్ర కరువవుతుందని, దీంతో తమ పిల్లలు అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చేరాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. చెత్తను తొలగించేందుకు ఉపయోగించాల్సిన చెత్త రిక్షాలు గ్రామంలో పోచమ్మ గుడిలో మూలన పెట్టి నెలలు గడుస్తున్నదని, గ్రామం చెత్తా చెదారంతో కంపుకొడుతున్నదని గ్రామస్తులు వాపోతున్నారు.

వాస్తవానికి ఈ రిక్షాలతో పంచాయతీ సిబ్బంది ప్రతిరోజు ఉదయం పూట వీధుల్లో చెత్తను సేకరించాలి. అందుకు సదరు పంచాయతీ కార్యదర్శులు చొరవ చూపాలి. కానీ ఏ గ్రామంలో కూడా పూర్తి స్థాయిలో చెత్త సేకరణ నిర్వహణ జరగడం లేదని మెజార్టీ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోపణలను పంచాయతీ కార్యదర్శులు నిజం చేస్తున్నారనడంలో ఏ మాత్రం అతి శయోక్తిలేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోవడతో పాటు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడకుండా పారిశుధ్యాన్ని చక్కదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.



సిద్దాపూర్ గ్రామంలో కల్లు సరఫరాకు వినియోగిస్తున్న చెత్త రిక్షా



సంగారెడ్డి మండలం తాళ్లపల్లిలోని పోచమ్మ ఆలయంలో వృథాగా ఉంచిన చెత్త రిక్షా

2 రోజుల్లో సిబ్బందిని ఏర్పాటు చేస్తాం

- రాదేశ్యామ్‌రావు, పెద్దాపూర్ సర్పంచ్

చెత్తను సేకరించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో ప్రభుత్వం గ్రామానికి అందజేసిన 4 చెత్త సేకరణ రిక్షాలు వృథాగా పడి ఉన్నాయి. రెండు రోజుల్లో సిబ్బందిని ఏర్పాటు చేస్తాం.

పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉంది

- కృష్ణ, పెద్దాపూర్ గ్రామస్థుడు

గ్రామంలో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉంది. ప్రభుత్వం అందజేసిన చెత్తసేకరణ రిక్షాలు ఉపయోగంలోకి తెస్తే సమస్యను అధిగమించ వచ్చు.

మా దృష్టికి రాలేదు

- గీత, సదాశివపేట ఎంపీడీవో

గ్రామంలో చెత్త సేకరణ రిక్షాలు వృథాగా ఉన్న విషయం మా దృష్టికి ఇప్పటి వరకు రాలేదు. అలాంటి సమస్య ఏమైన ఉంటే వెంటనే ఉపయోగించేందుకు చర్యలు తీసుకుంటాం.

చెత్తను తొలగించాలి

- బ్రహ్మం, తాళ్లపల్లి

గుడిని ఎంతో పవిత్రంగా భావించి మహిళలతో పాటు పురుషులు కూడా పూజలు చేస్తారు. అలాంటిది ఆలయంలోనే చెత్త రిక్షాలు పెట్టడం మంచిది కాదు. గ్రామంలో చెత్త పేరుకుపోవడం వల్ల ఇళ్లలోకి దోమలు రావడంతో పిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారు. చెత్తను తొలగించాలి.

కార్మికులు లేకపోవడమే

- నాగరాజు, తాళ్లపల్లి పంచాయతీ కార్యదర్శి

పారిశుధ్య కార్మికులు లేకపోవడం వల్ల సమస్య తలెత్తుతున్న మాట వాస్తవమే. 7, 8 మాసాలుగా ఆలయంలోనే రిక్షాలు ఉన్నాయి. పదిహేను రోజులకు ఒకసారి సంగారెడ్డి నుంచి కూలీలను పిలిపించి మురుగు కాలువలు, రోడ్డు పై ఉన్న చెత్త చెదారాన్ని శుభ్రం చేయిస్తున్నాం. సర్పంచ్‌ని సంప్రదించి కార్మికుడిని నియమించిన తరువాత వారానికి ఒక రోజు శుభ్రం చేయిస్తాం.

'రోటరీ' సేవలు అభినందనీయం'

హత్నూర: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పలు రకాలుగా సేవలందిస్తున్న రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గుండ్లమాచునూర్ పంచాయితీలోని బొక్కలగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులు, నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు అంజయ్య, స్థానిక సర్పంచ్ ఈశ్వరమ్మ, ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్, ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మాణయ్య, రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'సైదాపూర్ తండాను పంచాయతీగా గుర్తించాలి'

కొండాపూర్: సైదాపూర్ తండా శివ్వన్నగూడెంను గ్రామ పంచాయతీగా గుర్తించాలని సోమవారం ఎంపీడీవో స్వప్నకు ఆ తండా వాసులు వినతి పత్రం అందజేశారు. సుమారు 550 మంది జనాభా కలిగి ఉందని, గ్రామ పంచాయతీ గుర్తింపు లేక పోవడంతో తండా అభివృద్ధి చెందటం లేదని ప్రభుత్వం స్పందించి తండాను పంచాయతీగా గుర్తించాలని కోరారు.

ఉద్యమంలా హరితహారం

● ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి అర్బన్: మూడో విడత హరితహారంలో కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఉద్యమంలా మొక్కలు నాటాలని ఎమ్మెల్యే చింతాప్రభాకర్ కోరారు. సంగారెడ్డిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మైదానంలో యువజన, క్రీడా అభివృద్ధి శాఖ ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమానికి సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని సూచించారు. హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. మొక్కలను నాటడంతో వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించవచ్చన్నారు. అనంతరం సంగారెడ్డిలోని రెవెన్యూ కాలనీ పరిధిలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణం ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి.విజయలక్ష్మి, జిల్లా యువజన, క్రీడా అభివృద్ధి అధికారి రాంచందర్‌రావు, మున్సిపల్ కమిషనర్ కుమారస్వామి, సీడీసీ చైర్మన్ జైపాల్‌రెడ్డి, ఐసీడీఎస్ డైరెక్టర్ లక్ష్మి, నాయకులు అశోక్, ప్రదీప్ పాల్గొన్నారు.



మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సీఎంఆర్ఎఫ్‌ల ద్వారా ఎల్‌వోసీ అందజేత

సదాశివపేట: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులకు అత్యవసర చికిత్సల నిమిత్తం మంజూరైన రూ.3లక్షల ఎల్‌వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్)లను సోమవారం స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కంది గ్రామానికి చెందిన ఆలూరి మణి అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అందుకు అవసరమయ్యే ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేయించారు. ఎల్‌వోసీ అందించిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబసభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

'2019లో ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యం'

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాసాల బుచ్చిరెడ్డి

సదాశివపేట రూరల్: సదాశివపేట రేజింతల్, చందాపూర్ గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి, పార్టీ జోనల్ ఇన్‌చార్జి మురళీధర్‌గౌడ్, జిల్లా ఇన్‌చార్జి శ్రీవర్ధన్‌రెడ్డి సమక్షంలో రేజింతల్ గ్రామానికి చెందిన గడీల శ్రీకాంత్‌రెడ్డి తన 150 మంది అనుచరులతో, చందాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ గొల్ల మాణెయ్య తన 180 మంది అనుచరగణంతో బీజేపీ పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ జిల్లా అధ్యక్షుడు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అవినీతి రహిత పాలనను చూసి ఆకర్షితులైన టీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరటాన్ని స్వాగతిస్తున్నామన్నారు. 2019లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తామంతా ముందుకెళ్తున్నామని బుచ్చిరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెమలికొండ వేణుమాధవ్, విజయలక్ష్మి, కోవూరి సంగమేశ్వర్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

'దళిత, గిరిజనులకే ప్రాధాన్యం ఇవ్వాలి'



జయరాంను నిలదీస్తున్న అంబేద్కర్ సేవా సమితి నాయకులు

సంగారెడ్డి అర్బన్: కంది శివారులోని ఐఐటీ హైదరాబాద్‌లో భూములు కోల్పోయిన దళిత, గిరిజనులకే మొదటి ప్రాధాన్యం కింద ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్ డిమాండ్ చేశారు. సోమవారం ఈ విషయమై ఐఐటీ హైదరాబాద్ రిజిస్ట్రార్ జయరాంను నిలదీశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ఐఐటీలో భూములు కోల్పోయిన వారికి, వారి చదువులను బట్టి ఉద్యోగాలు ఇవ్వాలని, లేని యెడల ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గాప్రసాద్, సురేశ్, లక్ష్మణ్, విష్ణు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం'

సదాశివపేట: ఇసుక మాఫియాను అడ్డుకున్న దళితులు, రైతులపై అక్రమంగా కేసులు బనాయించి థర్డ్ డిగ్రీ ఉపయోగించినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు సిరిసిల్లలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు వెళ్తున్న సదాశివపేట కాంగ్రెస్ నాయకులను సోమవారం స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, టీజేఆర్ యువసేన నియోజకవర్గ అధ్యక్షుడు బోడపల్లి అవినాష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ పోలీసులు ముందస్తుగా తమను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందన్నారు. అరెస్టు అయిన వారిలో కౌన్సిలర్ సాతాని శ్రీశైలం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు లైకూర్ రహమాన్, నాయకులు జబ్బార్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు నాగరాజ్‌గౌడ్, నాయకులు వాదోని చంద్రశేఖర్ ఉన్నారు.

కొండాపూర్‌లో ముందస్తు అరెస్టులు

కొండాపూర్: సిరిసిల్ల నేరెళ్లలో సోమవారం జరగబోయే ధర్నాకు వెళ్లనున్న కొండాపూర్ కాంగ్రెస్ నేతలను సోమవారం స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుతో వారిని వదిలిపెట్టారు. అరెస్టు చేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు నగేశ్, మాజీ అధ్యక్షుడు వై.ప్రభు, సర్పంచ్ నర్సింలు, కో ఆప్షన్ సభ్యుడు జాకిర్, పాండురంగం, ప్రధాన కార్యదర్శి హన్మంతరెడ్డి, కిషన్, రాజేంద్రప్రసాద్, నర్సింలు, జయపాల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


కల్హేర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ కార్యకర్తలు

'కేంద్ర నిధులతోనే రాష్ట్ర పథకాలు'

కల్హేర్: కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాల నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల పేరిట ప్రజలకు అందజేయడం జరుగుతుందని మండల బీజేపీ అధ్యక్షుడు సాయిలు అన్నారు. సోమవారం కల్హేర్‌లో కేంద్ర పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆసరా పింఛన్లు, గొర్రెల పంపిణీ, ఈజీఎస్ పంట రుణాల మాఫీ, వంట గ్యాస్ సబ్సిడీ ఇలా అనేక పథకాలకు బీజేపీ పార్టీ అధికారంలోని కేంద్ర ప్రభుత్వ నిధులేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి తామే ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటుందని మండల బీజేపీ అధ్యక్షుడు సాయిలు ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు పొన్న శ్రీనివాస్, బాల్‌రాజ్, చిల్వేరి రాములు, కంగ్టిసాయిలు, నారాయణ పాల్గొన్నారు.

3న నల్లవాగు ప్రాజెక్టు నీటి విడుదల

కల్హేర్: గురువారం 3న నల్లవాగు ప్రాజెక్టు నీటిని వరినాట్ల కోసం ఆయకట్టు భూములకు విడుదల చేయడానికి ఎమ్మెల్యే సమక్షంలో సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులు నిర్ణయించినట్లు కల్హేర్ ఎంపీపీ అధ్యక్షురాలు జమునాబాయి సోమవారం తెలిపారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాల్గొని కుడి కాలువకు నీటి విడుదల చేస్తారని ఆమె తెలిపింది.

అక్రమ అరెస్టులపై సీఎం దిష్టిబొమ్మ దహనం


పోలీస్ స్టేషన్ నుంచి ర్యాలీగా వస్తున్న కాంగ్రెస్ నాయకులు

కల్హేర్: సిరిసిల్ల జిల్లా నేరెళ్ల దళితులపై పోలీసులు జరిపిన దాడులు, కేసుల నమోదును వెంటనే ఎత్తి వేసి వారికి న్యాయం చేయాలని కల్హేర్ మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. సిరిసిల్ల సభకు వెళ్ల కుండా మండల కాంగ్రెస్ నాయకులను కల్హేర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం అరెస్టు చేసి మధ్యాహ్నం సొంత పూచిపై విడుదల చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా వచ్చి రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, రాజన్న సిరిసిల్ల ఎస్పీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అకారణంగా దళితులను పోలీసులు కొట్టి చిత్రహింసలకు గురి చేశారని, ఇసుక మాఫియా కోసం ప్రభుత్వం దళితులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. అనంతరం స్థానిక బసవేశ్వర కూడలిలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోచయ్య, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ భాస్కర్‌గుప్త, సర్పంచ్‌గోపాల్, ఎంపీటీసీ గోలి రాములు, నాయకులు రవి, తుకారం, శంకర్, అనిల్, సాయిలు, శ్రీనివాస్, నారాయణ, గంగారం పాల్గొన్నారు.

'ముమ్మరంగా టీఆర్ఎస్వీ సభ్యత్వనమోదు'

నారాయణఖేడ్: నారాయణఖేడ్‌లో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదును సోమవారం ముమ్మరంగా చేయించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్వీ నాయకులు పవన్‌పాటిల్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అందువల్ల టీఆర్ఎస్వీలో సభ్యులుగా చేరి ప్రభుత్వ కార్యక్రమాలను విద్యార్థుల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, వాగ్దేవి కళాశాలల్లో సభ్యత్వనమోదు చేయించారు.

వర్షాలు లేక వాడుతున్న పంటలు


ఖేడ్ ప్రాంతంలో వర్షాలు లేక వాడిపోతున్న మినుము పంట

నారాయణఖేడ్: ఖరీఫ్ ప్రారంభంలో పుష్కలంగా వర్షాలు కురిసినప్పటికీ రైతులు విత్తనాలు విత్తిన అనంతరం మొక్కలు ఎదుగుతున్న తరుణంలో వర్షాలు కురియక పోవడంతో పంటలు వాడిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఉన్న నారాయణఖేడ్ నియోజకవర్గంలో అధిక శాతం రైతులు వర్షాధార పంటలనే సాగు చేస్తారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న ఏకైక మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు నల్లవాగు కూడా ఈ నియోజకవర్గంలోనే ఉంది. అయినప్పటికీ సాగునీటి వనరులు నల్లవాగు మినహా ఇతర వనరులు అంతంత మాత్రంగానే ఉండడంతో వర్షాలపై ఆధారపడి పంటలను సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరం జూన్‌లో సాధారణ వర్షం కంటే అధికంగా వర్షం కురిసింది. సాధారణంగా జూన్ మాసంలో 122 మి.మీ వర్షం కురియాల్సి ఉండగా, 344 మి.మీల వర్షం కురిసింది. దీంతో పంటలకు అనుకూలమైన వర్షాలు కురిశాయని రైతులు సాగుపై దృష్టి సారించారు. ఈ పరిస్థితుల్లో మొక్కలు మొలకెత్తి ఎదుగుతున్న దశలో జూలై మొదటి, రెండవ వారాల్లో వర్షాలు సక్రమంగా కురియక పోయినప్పటికీ బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణితో మూడో వారంలో కొద్ది మేరకు వర్షాలు కురిశాయి. అనంతరం గత పది రోజులుగా మళ్లీ వర్షాల జాడ లేదు. జూలైలో 221 మి.మీ ల వర్షం కురియాల్సి ఉన్నప్పటికీ 128 మి.మీల వర్షం కురిసింది. కురియాల్సిన వర్షం కంటే 93 మి.మీ తక్కువగా కురిసింది. నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో ఇప్పటికే పెసర, జొన్న, కంది, సోయాబీన్, పత్తి, చెరుకు, తదితర పంటలను 48 వేల 928హెక్టార్లలో రైతులు సాగు చేశారు. ప్రస్తుతం వర్షాలు కురిస్తేనే పంటలు ఎదుగుతాయని, దీనికి తోడు దిగుబడులు కూడా సక్రమంగా వస్తాయని లేని పక్షంలో దిగుబడులు ఉండవని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి సాగు చేసే ఆయకట్టు రైతులు నారుమళ్లను సిద్ధం చేసుకుని నాట్ల కోసం సిద్ధంగా ఉన్నప్పటికీ వర్షాలు జూలైలో సక్రమంగా కురియక పోవడంతో రైతులు దిక్కులు చూస్తున్నారు.

బోరుబావుల ఆధారంగా సాగుచేసే రైతులు మాత్రం నాట్లు వేయిస్తున్నారు. ఏదేమైనా జూన్‌లో సాధారణ వర్షం కంటే రెండింతలు అధికంగా వర్షం కురిసినప్పటికీ జూలైలో సాధారణకంటే తక్కువగా కురియడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వర్షాల కోసం ఎదురు చూస్తున్నాం



సాగుచేసిన పంటలు రక్షించుకోవాలంటే వర్షం అవసరమని రైతు కిష్టయ్య అన్నారు. నాలుగు ఎకరాల పొలంలో పెసర, మినుము, జొన్నను సాగు చేశాను ప్రస్తుతం మొక్కలు ఎదిగేదశలో ఉన్నాయి. ఈ దశలో వర్షాలు సక్రమంగా ఉంటే మొక్కలు ఎదగడానికి తోడు దిగుబడులు సక్రమంగా ఉంటాయి. ఈ దశలోనే వర్షాలు లేవు. వర్షాల కోసం ఎదురు చూస్తున్నాము.

- కిష్టయ్య, రైతు

'చలో సిరిసిల్ల' కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు

● ఎంపీపీ సంజీవరెడ్డితో సహా 22 మంది అరెస్టు

నారాయణఖేడ్: దళితులకు సంఘీభావం తెలుపడం కోసం రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం నారాయణఖేడ్ ఎంపీపీ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో చలో సిరిసిల్ల కార్యక్రమానికి వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులను స్థానిక ఎస్ఐ నరేందర్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంతకుముందు ఎంపీపీ సంజీవరెడ్డి సిరిసిల్ల తరలి వెళ్లడం కోసం తన వాహనాల కాన్వాయ్‌తో అంబేద్కర్ రాజీవ్ విగ్రహాల వద్దకు వెళ్లి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమాలతో అధికారంలోకి వచ్చి ప్రస్తుతం ఉద్యమాలను అనిచి వేసే విధంగా వ్యవహరిస్తున్నాడన్నారు. సిరిసిల్లలో అధికార పార్టీ వారు ఇసుక మాఫియా కలసి దళితులపై దాడులకు పాల్పడడమే కాకుండా సాంఘిక బహిష్కరణకు గురి చేశారన్నారు. ఇదేమిటని ప్రశ్నించినందుకు పోలీసులు దళితులపైనే దాడులకు పాల్పడ్డారన్నారు. ముఖ్యమంత్రి కుటుంబ పాలనతో ప్రజా కంఠకుడిగా వ్యవహరిస్తున్నాడన్నారు. అధికారంలోకి రాక ముందు ప్రజలకు అనేక రకాల వాగ్దానాలు ఇచ్చి ప్రస్తుతం వాటిని అమలు చేయకుండా మభ్యపెట్టడం కోసం కల్లబొల్లి కబుర్లు చెబుతున్నాడన్నారు. కేసీఆర్ ఆటలు ఇక ఎన్నో రోజులు సాగవన్నారు. ఆయన నిజస్వరూపం బయటపడిందని గద్దె దింపడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. అనంతరం సిరిసిల్లకు తరలి వెళ్లడానికి యత్నిస్తుండగా ఎస్ఐ నరేందర్ ఆధ్వర్యంలో సంజీవరెడ్డితో సహా 22 మందిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు మాణిక్‌గౌడ్, ఎంపీటీసీ పండరిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాధాకిష్టు, ఆత్మ మాజీ డైరెక్టర్ రాజుసేట్, న్యాయవాది సంగన్న, ఆవిటి శంకర్, మారుతి, అశోక్‌రెడ్డి, నరేశ్‌యాదవ్, దారం శంకర్, లింగారెడ్డి ఉన్నారు.



చలో సిరిసిల్ల కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న ఎంపీపీ సంజీవరెడ్డిని అరెస్టు చేస్తున్న పోలీసులు

కంగ్టిలో

కంగ్టి: చలో సిరిసిల్ల కార్యక్రమానికి తరలి వెళ్లకుండా ఉండేందుకు సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని పీఎస్‌కు తరలించారు. ఇందులో భాగంగా పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌పాటిల్, ధామ నాగన్న, కోటి, బసప్ప, పండరినాథ్‌రావు, శివరాయ్, రాములు, నాగ్‌నాథ్, మదన్, హమీద్, తదితరులను అదుపులోకి తీసుకున్న పోలీసులు తర్వాత సొంత పూచీపై వారిని విడుదల చేశారు.

'చౌక ధరల డీలర్లను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి'


'ఖేడ్'లో ధర్నా చేస్తున్న డీలర్లకు సంఘీభావం తెలుపుతున్న ఎంపీపీ సంజీవరెడ్డి

నారాయణఖేడ్: చౌక ధరల డీలర్లను ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు ఇవ్వాలని ఎంపీపీ సంజీవరెడ్డి కోరారు. సోమవారం నారాయణఖేడ్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న చౌక ధరల డీలర్లకు ఆయన తన అనుచరులతో కలసి సంఘీభావం తెలిపారు. అనంతరం సంజీవరెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ నాయకులు ఎన్నికలకుముందు ప్రజలకు ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చారన్నారు. ప్రస్తుతం హామీలు అమలు చేయక పోగా ఉద్యమాలను అనిచి వేసేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. ఉద్యమాలతోనే అధికారంలోకి వచ్చి ప్రస్తుతం కుటుంబ పాలన కొనసాగిస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ ఉద్యమాలను అడ్డుకుంటే ఆయన ఉద్యమాలు ఏ విధంగా చేసే వారన్నారు. రేషన్ డీలర్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీఉపాధ్యక్షుడు మాణిక్‌గౌడ్, ఎంపీటీసీ పండరిరెడ్డి, నాయకులు వినోద్‌పాటిల్, దారం శంకర్, శంకర్‌ముదిరాజ్, న్యాయవాది సంగన్న, నరేశ్‌యాదవ్, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు. డీలర్ల సంఘం నాయకులు తాహేర్, సత్యనారాయణ, బస్వరాజ్, అశోక్‌గౌడ్, జనార్దన్, క్రిష్ణగౌడ్, హన్మంతు, సాయిలు, నర్సింలు ఉన్నారు.

'వీఆర్వోలు పనిచేసే కేంద్రాల్లోనే నివాసం ఉండాలి: తహసీల్దార్'

నారాయణఖేడ్: వీఆర్వోలు తాము పని చేస్తున్న గ్రామాల్లోనే నివాసం ఉండాలని తహసీల్దార్ తారాసింగ్ సూచించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన వీఆర్వోల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ రెవెన్యూ రికార్డులను తప్పులు లేకుండా తయారు చేయాలని సూచించిందని, అందువల్ల వీఆర్వోలు ఆగష్టు 5 వరకు రికార్డులు అన్ని సరిదిద్దాలన్నారు. గ్రామాల వారిగా ప్రభుత్వ భూముల వివరాలను నివేదిక ద్వారా తెలపాలన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కడైనా ఆక్రమణకు గురైన వాటి వివరాలు కూడా తెలుపాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వినయ్, ఆర్ఐ నారాయణ, వీఆర్వోలు ఫిరోజ్, అంజయ్య, రఘు, నవీన్, నర్సింలు ఉన్నారు.

జహీరాబాద్ సినిమాలు

మోహన్	ఫిదా
సినీమ్యాక్స్	ముబారకన్
అనురాగ్	గౌతంనంద

ప్రజా సమస్యలు గాలికి వదిలిన మున్సిపల్

• మురికి వాడల సమస్యలపై గళమెత్తిన సభ్యులు • వాగ్వాదాల మధ్య సాగిన సమావేశం



మున్సిపల్ కార్యాలయంలో బైఠాయించి నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు

జహీరాబాద్: ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికలుగా ఉండాల్సిన సర్వసభ్య సమావేశం ఆరోపణలు, ప్రత్యారోపణలు, వాదోపవాదాలకు వేదికగా మారింది. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ షబానాబేగం అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సమావేశం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. సమావేశం ప్రారంభంలోనే సభ్యులు వాగ్వాదాలకు దిగడంతో సమావేశం గందరగోళంగా మారింది. ఉదయం 11గంటల నుంచి ప్రారంభమైన సమావేశం మధ్యాహ్నం 2గంటల వరకు ఏ ఒక్క అంశంపై స్పష్టత రాలేదు. ఎజెండాలో పొందుపర్చిన 44అంశాలకు గాను సుమారు రూ.3కోట్ల మేర వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు సభలో మున్సిపల్ శాఖ అధికారులు చదివి వినిపిస్తున్న క్రమంలో పలువురు సభ్యులు అడ్డుతగలడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ముందుగా పురపాలక సంఘం కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం మహీంద్రా బొలేరో వాహన కొనుగోలు కోసం 7లక్షల రూపాయలు కేటాయించడం జరుగుతుందని అధికారులు చదువుతుండగా కొందరు సభ్యులు అందుకు వ్యతిరేకిస్తూ ఆ వాహన స్థానంలో ట్రాలీ ఆటోలుగాని, ట్రాక్టర్లుగాని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎజెండాలోని మొదటి అంశంలో 17వార్డులకు సంబంధించిన వివిధ రకాల అభివృద్ధి పనుల కోసం రూ.56.49లక్షల నిధులు అవసరమని ఆమోదం నిమిత్తం సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ ప్రియాంక అభ్యంతరం తెలుపుతూ మురికి వాడలో నెలకొన్న సమస్యలు యధాతథంగా ఉన్నాయని, కౌన్సిల్ పరంగా అన్ని వార్డుల అభివృద్ధికి సరిపడ నిధులను కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. పట్టణంలో మురికి వాడల సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రజలచే ఎన్నుకోబడిన తాము నిత్యం ప్రజల ద్వారా పలు సమస్యలు వినడమే తప్ప పరిష్కారం చేయలేకపోతున్నామన్నారు. వీధిలైట్లు, తాగునీరు, పారిశుధ్యం తదితర సమస్యలు నెలకొని ఉన్నాయన్నారు. మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల అభివృద్ధికి నిధుల కేటాయింపులో పక్షపాత ధోరణి అవలంభించడంతో వార్డులు అభివృద్ధికి నోచుకోవడం లేదని తాహేరాబేగం, నారాయణరెడ్డి, శేఖర్, లక్ష్మి, పుణ్యమ్మ, ప్రియాంక, కండెం సుజాతలు విచారం వ్యక్తం చేశారు. అధికార పార్టీకి మెజార్టీ ఉన్నందున సభ్యులందరూ కలిసి ఎజెండాలోని పలు అంశాలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జైతురాం, ఉపాధ్యక్షుడు అజ్మత్‌పాష, కౌన్సిలర్లు నామ రవికిరణ్‌గుప్త, మోతిరాం, రాములునేత, యూనుస్, అబ్దుల్లా, నరేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కౌన్సిలర్ల బైఠాయింపు

మున్సిపల్ సమావేశంలో అధికార పార్టీ సభ్యులు వ్యవహరించిన తీరుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు తాహేరాబేగం, నారాయణరెడ్డి, శేఖర్, ప్రియాంక, కండెం సుజాత, జహంగీర్ కార్యాలయంలో బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిధుల కేటాయింపులో వివక్షత కొనసాగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

అభివృద్ధిని ఆటంకపరుస్తున్న కాంగ్రెస్

జహీరాబాద్: పట్టణంలో సుమారు 3 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేయాలనే తలంపుతో సమావేశంలో తీర్మానం కోసం ప్రయత్నిస్తుంటే తమకు చెడ్డ పేరు రావాలనే దురుద్దేశ్యంతో కాంగ్రెస్ కౌన్సిలర్లు సమావేశాలు సాఫీగా జరగకుండా అడ్డుకున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ షబానాబేగం, కౌన్సిలర్లు నామరవికిరణ్‌గుప్త, మోతిరాం, అబ్దుల్లా, యూనుస్, రాములునేత, బండిరంగమ్మ, అన్నపూర్ణ తదితరులు అన్నారు. సోమవారం మున్సిపల్ సమావేశం అనంతరం విలేకరులతో వారు మాట్లాడారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు పలు అంశాలపై అభ్యంతరాలను లేవనెత్తుతూ సభను గందరగోళం చేశారన్నారు. అభివృద్ధి పనులకు ఎన్ని అడ్డంకులు సృష్టించిన తాము వెనుకాడేది లేదని, ప్రజల సౌకర్యం కోసం అన్ని పనులు చేసి తీరుతామన్నారు.

చర్చలేని సమావేశమెందుకు?

జహీరాబాద్: స్థానిక మున్సిపాలిటీలో సోమవారం జరిగిన సమావేశంలో అధికార పార్టీకి చెందిన సభ్యులు ఏకపక్షంగా సమావేశం నిర్వహించడాన్ని కాంగ్రెస్ కౌన్సిలర్లు తప్పుపట్టారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో జరిగిన సమావేశంలో సుమారు రూ.3కోట్ల మేర వ్యయంతో 44అంశాలను ఎజెండాలో పొందుపర్చారన్నారు. అయితే తాము సమావేశంలో ఎజెండాలోని 1, 2, 6, 30, 31 ,37, 38, 39, 40 ,41, 42 తదితర అంశాలను వ్యతిరేకించామన్నారు. పరిపాలనా ఆమోదం లేకుండానే నిధుల వెచ్చింపు అన్యాయమన్నారు. ఒక్క అంశంపై కూడా తాము వెలిబుచ్చిన సందేహాలకు సమాధానాలు ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యవహరించి అన్ని అంశాలను ఆమోదింపజేసుకున్నారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జహంగీర్, నారాయణరెడ్డి, శేఖర్, తాహెరాబేగం, కండెం సుజాత పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు

కోహీర్: మండల కేంద్రమైన కోహీర్‌లోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం దిగ్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

జవహర్ బాల ఆరోగ్య రక్ష కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా అవసరమైన విద్యార్థినులకు ఉచితంగా మందులను అందజేయడం జరుగుతుందన్నారు. మండలంలోని వసతి గృహాల్లో, పాఠశాలల్లో ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు.



చిరాగ్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి నీరజ

‘పట్టుదలతో చదువుకుని భవిష్యత్తులో రాణించాలి’

జహీరాబాద్: విద్యార్థులు పట్టుదలతో చదువుకుని భవిష్యత్తులో రాణించాలని సీనియర్ సివిల్ జడ్జి ఎ.నీరజ అన్నారు. సోమవారం మొగుడంపల్లి మండలంలోని చిరాగ్‌పల్లి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టం, న్యాయం, విద్యార్థుల పాత్ర అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు చదువుతున్న క్రమంలో భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలన్నారు. ఇదిలా ఉండగా పలు రకాల చట్టాలపై ఈ సందర్భంగా విద్యార్థులకు న్యాయవాదులు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తులసీరాంరాథోడ్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, ఎస్‌ఐ రాజశేఖర్, కార్యదర్శి సంగీత, న్యాయవాదులు ఇస్మాలప్ప, గోపాల్, గ్రామప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోహీర్‌లో

కోహీర్: మండల పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి ఎ.నీరజ విద్యార్థులకు చట్టాలపైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సేవను అలవర్చుకోవాలన్నారు. మద్యపానం, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు పలు అంశాలపైన విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, విద్యాకమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు

జహీరాబాద్: పట్టణంలోని పలు కళాశాలల్లో టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాకేశ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బంగారు తెలంగాణ సాధన కోసం తమవంతు కృషి చేయాలన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. టీఆర్ఎస్వీ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు పర్శురాం, ఆమేర్, సాజిద్, కృష్ణారెడ్డి, రఘుతేజ, నవీన్, శ్రీధర్, సంగమేశ్ రాహుల్, భానుమూర్తి, ఇర్ఫాన్, విష్ణు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్



పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించిన కాంగ్రెస్ నాయకులు

జహీరాబాద్: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు సోమవారం జహీరాబాద్ నుంచి చలో సిరిసిల్ల కార్యక్రమానికి తరలివెళ్తున్న 52మంది కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్‌ఐ రాజశేఖర్ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా వారిని ముందస్తుగా అరెస్టులు చేశామన్నారు. అనంతరం సొంతపూచీపై విడుదల చేయడం జరిగిందన్నారు. అరెస్టయిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కండెం నర్సింలు, మీడియా ఇన్‌చార్జి మాజిద్, నాయకులు భాస్కర్, బుచ్చిరెడ్డి, మహిపాల్‌రెడ్డిపాల్గొన్నారు.

న్యాల్‌కల్‌లో

న్యాల్‌కల్: మండల పరిధిలోని న్యామతాబాద్ గ్రామంలో చలో సిరిసిల్లి కార్యక్రమానికి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను సోమవారం హద్నూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం సొంతపూచీపై వారిని విడుదల చేశారు.

కేతకీలో శ్రావణమాస పూజలు



ఆలయ ఆవరణలో కిక్కిరిసిన భక్తులు

ఝరాసంగం: దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీకేతకీ సంగమేశ్వరస్వామి ఆలయానికి శ్రావణమాస రెండో సోమవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం రాత్రి మహరాష్ట్ర నుంచి సుమారు 1,500మంది భక్తులు పాదయాత్రగా తరలివచ్చారు. ఆలయ ఆవరణలో రాత్రి భక్తిశ్రద్ధల మధ్య భజన కార్యక్రమాలు చేపట్టారు. సోమవారం ఆలయానికి కర్ణాటక, మహరాష్ట్రలతో పాటు జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం అమృతగుండంలో స్నానాలు ఆచరించి పార్వతీపరమేశ్వర్ల దర్శనం కోసం క్యూలో బారులు తీరారు. ఆలయ ఆవరణలో గల మండపంలో భక్తులు సామూహిక అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. ఆలయ ప్రాంగణంలో గల నవగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలను చేపట్టారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఆలయ అధికారులు, పోలీస్ సిబ్బంది బందోబస్తు చేపట్టారు. శ్రావణమాసం సందర్భంగా జహీరాబాద్ డిపో నుంచి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడిపారు. అదే విధంగా ఆలయానికి వచ్చిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

‘హరితహారంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి’

రాయికోడ్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ అధ్యక్షుడు బస్వరాజ్‌పాటిల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మమ్మందాపూర్ గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి ఎదుట ఒక మొక్కను నాటుకుని ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాంచందర్‌పాటిల్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, ఎఎస్‌ఐ బస్వరాజ్, గ్రామస్థులు పాల్గొన్నారు.



మమ్మందాపూర్‌లో మొక్కలు నాటుతున్న మాజీ ఎంపీపీ అధ్యక్షుడు బస్వరాజ్‌పాటిల్

మొక్కలపై నిర్లక్ష్యం

- హరితహారంలో నాటిన వాటిని పట్టించుకోని వైనం
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు


చేర్యాల మండలం తాడూరు గ్రామపంచాయతీ ఆవరణలో ఎండిపోయిన మొక్కలు

చేర్యాల : హరితహారంలో నిర్లక్ష్యపు నీడలు కమ్ముకున్నాయి. మొక్కలు నాటిన రోజున్న ఆర్భాటం పరిరక్షణలో కానరాకుండా పోతుంది. మొక్కల సంరక్షణకు ట్రీగార్డులు అందించడంతో పాటు ఎండిపోకుండా వాటర్‌ట్యాంకర్ల ద్వారా నీటిని పట్టాలని అధికారులు సూచించినా క్షేత్రస్థాయిలో సిబ్బంది పెడ చెవినపెడుతున్నారు. ఎప్పటికప్పుడు పనులను మండలస్థాయి అధికారులు పర్యవేక్షిస్తున్నప్పటికీ హరితరక్షణ కమిటీలు పేరుకే పరిమితయ్యాయి. మూడోవిడత కార్యక్రమంలో భాగంగా చేర్యాల మండలంలోని మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి చెప్పిన మాట ప్రకారం ఆరుఫీట్ల ఎత్తులో ఉన్న మొక్కలను అందించడంతో పాటు ముందస్తుగా ట్రీగార్డులు ఏర్పాటు చేయించారు. నీటివాడకానికి సంబంధించిన వనరులను సైతం సూచించారు. మొక్కలను సంరక్షించాలని సంబధిత సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అయితే మొక్కలకు నీరుపట్టడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో మొక్కలు మూడువారాలకు చేరుకోకుండానే ఎండిపోతున్నాయి. అందుకు చేర్యాల మండలంలోని తాడూరు, చిట్యాల, దానంపల్లి, కొమురవెల్లి మండలంలోని కిష్టంపేట తదితర గ్రామాల్లో ఈ దుస్థితి నెలకొంది.

ఆదర్శం..
మర్రిముచ్చాల గ్రామసర్పంచు

- రాజకీయంతో పాటు వ్యవసాయం పనుల్లో రాణిస్తున్న వంగా రాణి


పొలం పనుల్లో వంగా రాణి

చేర్యాల : రాజకీయాలు వంట పట్టడంతో పలువురు ప్రజాప్రతినిధులు కులవృత్తులు, వ్యవసాయాన్ని సైతం విడనాడుతున్న ప్రస్తుత సమాజంలో కొమురవెల్లి మండలం మర్రిముచ్చాల గ్రామసర్పంచు వంగా రాణినర్సిరెడ్డి సాగుపై మమకారాన్ని వీడకుండా వ్యవసాయంచేస్తూ ఆదర్శంగా నిలుస్తుంది. ఆమె భర్త నర్సిరెడ్డి ప్రభుత్వ ఉద్యోగి. అయినా ఆమె వ్యవసాయానికి దూరం కాకుండా సాధారణ కూలీలతో మమేకమై పనులు నిర్వహిస్తుంది. ఓ పక్క ప్రజాసమస్యల పరిష్కారానికి పాటుపడుతూనే మరో పక్క అన్నపూర్ణగా నిలుస్తుంది. టీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలిగా ఇటీవల ఎంపికైన నేపథ్యంలో ప్రజాప్రతినిధిగా, నాయకురాలితో పాటు రైతుమహిళగా రాణిస్తూ అందరి మన్ననలు అందుకుంటుంది. ఉద్యోగ కుటుంబానికి చెందినా మట్టిపరిమళంలోనే ఆనందం ఉందని, వ్యవసాయమంటేనే మక్కువ ఉంటుందని ఆమె అంటారు. గ్రామసర్పంచుగా ఎన్నికైన నాటినుండి మర్రిముచ్చాల గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న క్రమంలో కొమురవెల్లి కొత్తమండలం కావడంతోనే టీఆర్ఎస్ అధిష్ఠానం మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమించారు. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలెన్ని ఉన్నప్పటికీ, వ్యవసాయబావి వద్దకు వెళ్లనిదే తృప్తి ఉండదని చెబుతుంది. అంతేకాకుండా చురుకైన మహిళా ప్రజాప్రతినిధిగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో సిద్దిపేట జిల్లానుండి ఇటీవల పలువురు సర్పంచులను గుజరాత్ రాష్ట్రానికి పంపించిన నేపథ్యంలో ఉమ్మడి చేర్యాల మండలం నుంచి వంగా రాణిని ఎంపిక చేశారు. తన రాజకీయ చతురతతో తనదైనశైలిలో వ్యవహరిస్తున్న ఈమె ప్రస్తుతం ఖరీఫ్‌లో వరి, పత్తిని సాగుచేస్తున్నారు. కూలీలతో కలిసి రోజువారీగా పొలంలో అడుగుపెట్టి కలుపుతీయడాన్ని చూసి పలువురు అభినందిస్తున్నారు.

ఊరినిండా రాళ్లు.. గుట్టలే. ఎక్కడ చూసినా స్పల బండలే ఉంటాయి. ఇళ్లు కట్టాలన్నా.. ఇంటి చుట్టూ గోడ నిర్మించాలన్నా.. ఎకరాల కొద్దీ పొలాల చుట్టైనా వారు బండలే పాతుతారు. అదే ఈ ఊరి ప్రత్యేకత. ఇక ఎవరికైనా ఈ గ్రామం పేరు చెప్పాలంటే రాళ్లే చిరునామా. అందుకే ఈ ఊరికి రాళ్ల జనగామ అని పేరు. ఇక ఈ గ్రామంలో ఒకప్పుడు వడ్డెరులు ఎక్కువగా ఉండేవారు. ఎవరి ఇంటి చుట్టూ అయినా కంచె నిర్మించాలంటే వెంటనే వారు సల్పలను పాతే వారు. ప్రతిఫలంగా రైతులు వారికి ధాన్యం ఇచ్చేవారు. ఇక ఈ ఊరికి కాస్త దగ్గర్లో స్టేషన్ జనగామ ఉంది. రెండింటి పేరు ఒకటే కావడంతో దీనికి రాళ్ల జనగామగా పేరొచ్చింది. ఊర్లో రాళ్లు తగ్గుతున్నాయి కానీ దీనికున్న ప్రత్యేకత మాత్రం ఇప్పటికీ అలాగే ఉంది. గ్రామంలో ప్రస్తుతం కూడా పెద్దపెద్ద ఇళ్ల చుట్టూ సల్పరాళ్లనే ప్రహరీల్లాగా ఏర్పరుచుకోవడం విశేషం. ఈ గ్రామంపై ప్రత్యేక కథనం..


స్థలాల చుట్టూ ఏర్పడిన సల్పలు

రాళ్లే.. ఆ ఊరి చిరునామా!

హుస్నాబాద్ : ఈ ఊర్లో ఎక్కడ చూసినా సల్పరాళ్లే(బండలు) దర్శనమిస్తాయి. ఇళ్లకు ప్రహరీలకు.. పంట పొలాలు.. పశువుల కొట్టాల కంచెలకు అన్నింటికి ఈ రాళ్లనే ఉపయోగిస్తారు. గ్రామంలో కిలో మీటర్ల పొడవున సల్ప రాళ్లు పాతి ఉంటాయి. అందుకే ఈ గ్రామానికి రాళ్ల జనగామగా అని పేరు వచ్చింది.

అక్కన్నపేట మండలం జనగామ శివారులో అడుగుపెట్టాగానే మనకు కనబడేది సల్ప రాళ్లు. గ్రామ రోడ్డుకు ఇరువైపుల ఇవే కనపడతాయి. ఇళ్ల నిర్మాణంలో కూడ మట్టి గోడలు కాకుండా పై కప్పు వరకు రాళ్లతో నే గోడలు కట్టి ఉంటాయి. మట్టితో కడితే ఖర్చు ఎక్కువ అవుతుందనే ఉద్దేశంతో ఇక్కడ అందరూ రాళ్లతోనే నిర్మించుకుంటారు. ఈ గ్రామంలో దాదాపు 100కు పైగా వడ్డెర కుటుంబాలున్నాయి. గ్రామంలోని పెద్దబండ, ఖనిలబండ, గుడిబండ, ఎలుకల గుట్ట, మైసమ్మ గుట్ట వంటి చుట్టు గుట్టలు ఉన్నాయి. బండలు కొట్టి జీవనం సాగించే వడ్డెరలు తోటలకు, పశువుల కొట్టాలకు, పంట పొలాల చుట్టూ కంచెలు ఏర్పాటు చేసేందకు బండ్లలో సల్పలు (బండ) తీసుకొని వస్తారు. వాటిని స్థలాల చుట్టూ పాతి రైతులు ఇచ్చే డబ్బులతో జీవనోపాధి పొందేవారు. తక్కువ ఖర్చు అవుతుండటంతో గ్రామంలో అందరూ నిర్మాణాలు అన్ని బండలతోనే చేపట్టారు.

పూర్వీకులు నిర్మాణాలకు ఎక్కువగా రాళ్లనే ఎక్కువగా ఉపయోగించడంతో దీనికి రాళ్ల జనగామగా పేరు వచ్చింది. ఈ గ్రామంలో పంటలు సమృద్ధిగా పండేవని, జంతువులు, పశువులు పంటలను పాడు చేయకుండా ఈ సల్పలను పాతే వారు. రైతులు ఇచ్చే ధాన్యంతో వడ్డెరలు పంట పొలాలకు, ఇళ్ల ప్రహరీలకు ఇతర నిర్మాణాలకు ఉచితంగా ఈ సల్పలు పాతి ఇచ్చేవారు. జిల్లా కేంద్రమైన స్టేషన్ జనగామ ఈ గ్రామానికి 50 కిలో మీటర్ల దూరంలో ఉంది. రెండు జనగామలుండటంతో దీన్ని రాళ్ల జనగామ అంటేనే ప్రజలకు తెలుస్తుంది. ప్రస్తుతం క్రమేపీ సల్పలు కనుమరుగు అవుతున్నా పేరు మాత్రం రాళ్ల జనగామ అంటేనే అందరికి తెలుస్తుంది. ఈ గ్రామానికి ఉద్యమ చరిత్ర కూడ ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో ఈ గ్రామస్థులు తమ వంతు పాత్ర పోషించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఘట్టాలు ఉన్నాయి. రెండు దశాబ్దాల క్రితం రాళ్ల జనగామ అంటే వామపక్ష పార్టీలకు పెట్టని కోటగా ఉండేది క్రమేపి ఆ కోటలు తగ్గుతూ వస్తున్నాయి. ముఖ్యంగా ఈ గ్రామంలో రాజకీయ, సామాజిక చైతన్యం ఎక్కువ.

రాళ్లు కనుమరుగవుతున్నాయి

ఒకనాడు గ్రామంలో మొత్తం రాళ్లే ఉండేవి. ప్రస్తుతం క్రమేపి తగ్గుతున్నాయి. అయినా ఊరు పేరు మాత్రం రాళ్ల జనగామగా గుర్తింపు ఉంది. వెనుక మట్టి గోడలు పెట్టెందుకు ఆర్థిక భారం పడుతుండటంతో పశువుల కొట్టాలకు, పొలాలకు, ఇళ్ల ముందు ఈ సల్పలను ఏర్పాటు చేసుకునేవాళ్లు.

- కాసర్ల అశోక్‌బాబు, ఎంపీటీసీ

- ఎటు చూసినా రాళ్లే.. అదే ఆ ఊరికి ప్రత్యేకత
- రాళ్ల జనగామగా గుర్తింపు
- ఊరి నిండా ఒకప్పుడు గుట్టలే
- వాటి ద్వారా వడ్డెరలు ఉపాధి పొందేవారు
- ఇళ్లు, పొలాల చుట్టూ సల్పబండల ఏర్పాటు
- నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాడిన ఊరు
- రాజకీయ, సామాజిక చైతన్యంలోనూ ముందు..



తాతల కాలం నుంచి ఆ పేరే వస్తున్నది

మా తాతల కాలం నుంచి మా ఊరికి రాళ్ల జనగామ అనే పేరు ఉంది. ఇప్పుడు బండ కొట్టె వాళ్లు తక్కువయ్యారు. రాళ్లు కూడు తగ్గాయి. రోడ్డుకిరువైపుల ఉండే సల్పలు రోడ్డు విస్తరణలో పోయాయి. అయినా ఇప్పటికీ మా గ్రామానికి ఉండే ప్రత్యేకత అలాగే ఉంది. ఏళ్ల తరబడిగా మేము ఇళ్ల చుట్టూ రాళ్లనే ఏర్పరుచుకుంటూ వస్తున్నాం.

- అల్లాడి రవీందర్, ఉపసర్పంచ్

రాళ్ల జనగామ అంటేనే తెలుస్తుంది



ఈ ప్రాంతంలోనే రెండు జనగామలుండటంతో రాళ్ల జనగామ అంటేనే దూర ప్రాంతాల వారికి తెలుస్తుంది. చాలా కాలం క్రితం సల్పలే ఎక్కువగా ఉండేవి. ప్రస్తుతం అభివృద్ధిలో భాగంగా తీసేస్తున్నారు. ఇక్కడ సమృద్ధిగా పంటలు పండేవి. వడ్డెరల వృత్తి అయిన బండలను కొట్టి రైతుల పొలాల చుట్టు, ఇతర నిర్మాణాలకు పాతి జీవనోపాధి పొందేవారు.

- బొడ్డు ఈశ్వర్, సర్పంచ్



తక్కువ ఖర్చు అయ్యేది

మా గ్రామంలో వడ్డెర కుటుంబాలు ఎక్కువ ఉన్నాయి. దీనికి తోడు గుట్టలున్నాయి. వారి జీవనోపాధికి బండలు కొట్టి పాతే వారు. మట్టితో నిర్మాణం చేస్తే ఎక్కువ ఖర్చు అయ్యేది. సల్పలు పాతితే తక్కువ ఖర్చుతో నిర్మాణాలు జరిగేవి. అందుకే ఎక్కువగా రాళ్లతోనే నిర్మాణాలు చేశారు.

- ఎన్. వేణుగోపాల్‌రెడ్డి, గ్రామస్థుడు


ఇంటి చుట్టూ ప్రహరీలా..


పశువుల పాక చుట్టూ..

'మంజీరా' పైలాన్ వృథా


కళాహీనంగా తయారైన మంజీర పథకం పైలాన్

- రూ. లక్షలు వెచ్చించి గాలికి వదిలేశారు
- పథకం మారింది.. పైలాన్ పట్టించుకునే నాథుడే లేడు

తూప్రాన్: భారీ వినూత్న పథకాలు అమలు చేస్తున్నపుడు గుర్తుండే విధంగా పైలాన్లను ఏర్పాటు చేస్తుంటారు. ఓ పథకానికి చిహ్నంగా రూ. లక్షలు వెచ్చించి పైలాన్లను ఏర్పాటు చేశారు. ఆ పైలాన్‌ను ఇప్పుడు ఎవరూ పట్టించుకోకపోవడంతో కళాహీనంగా తయారైంది. మెదక్ జిల్లా తూప్రాన్‌లో ఏర్పాటు చేసిన మంజీరా తాగునీటి పథకం పైలాన్ పిచ్చిమొక్కలతో నిండిపోయింది. వివరాల్లోకి వెళితే.. దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఉమ్మడి మెదక్ జిల్లాలోని గీతారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంతో పాటు, దొమ్మాట, నర్సాపూర్, రామాయంపేట నియోజకవర్గాలకు తాగునీరు అందించేందుకు మంజీరా తాగునీటి పథకం ప్రారంభించారు. 2006లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హడ్కో రూ. 100 కోట్లతో శంకుస్థాపన చేశారు. ఆ పథకం పైలాన్‌ను తూప్రాన్ పట్టణంలో ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. పంచాయతీరాజ్ తాగునీటి సరఫరా విభాగం రూ. 6 లక్షలు వెచ్చించి మంజీరా తాగునీటి పథకం పైలాన్‌ను నిర్మించింది. మంజీరా తాగునీటి పథకాన్ని తూప్రాన్ పట్టణంలో మొదటిసారిగా 2009లో మాజీ మంత్రి గీతారెడ్డి ప్రారంభించారు. మంజీరా తాగునీటి పథకంలో పలుదపాలుగా చేసిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ శిలాఫలాలు ఇదే పైలాన్‌లో ఏర్పాటు చేశారు. 2006లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో వేసిన శిలాఫలకం అధికార్ల నిర్లక్ష్యంతో అప్పట్లోనే పగిలిపోయి ముక్కలైంది. అప్పట్లో ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ఈ పథకం నుంచి రామాయంపేట నియోజకవర్గాన్ని తొలగించడంతో రాజశేఖర్‌రెడ్డి వేసిన శిలాఫలకం వద్ద నిరసన తెలిపారు. 2014 వరకు మంజీరా తాగునీటి పథకం పైలాన్‌ను అధికారులు నిర్వహిస్తు వచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటవడం, మంజీరా తాగునీటి పథకం మార్చేసి మిషన్‌భగీరథ పథకం ప్రవేశపెట్టారు. దీంతో తూప్రాన్‌లో నిర్మించిన పైలాన్‌ను నీటి సరఫరా విభాగం అధికారులు పట్టించుకోవడమే మానేశారు. లక్షలు వెచ్చించి నిర్మించిన తాగునీటి పథకం పైలాన్ పిచ్చిమొక్కలతో నిండిపోయింది. పైలాన్ వద్ద చుట్టూర ఆందంగా ఉండేందుకు ఏర్పాటు చేసిన గ్రాస్ (గడ్డి) ఎండిపోయింది. పైలాన్ నిర్వహణ చేపట్టిన కాలంలో ఎంతో అహ్లాదం కల్గించగా, నేడు బర్రెలు సంచరిస్తున్నారు. పైలాన్ చుట్టూ గ్రాస్ ఏర్పాటు చేసి పార్కుగా చేస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.


పైలాన్ చుట్టూ మొలిచిన గడ్డి, పిచ్చిమొక్కలు


పిచ్చిమొక్కలతో నిండిపోయిన పైలాన్ ఏరియల్ వ్యూ

At present member nations of NATO?

Current Affairs & GK

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
1) England 2) India
3) South Africa 4) Australia

2. **105th Indian Science Congress 2018 to be held in**
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai

3. **Find the wrong pair?**
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21

4. **Name the largest economy in the European Union (EU)?**
1) United Kingdom 2) France
3) Germany 4) None of these

5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development

6. **The United Nations declared 2017 as…..**
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development

7. **Nobel Prizes are awarded every year in …..**
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories

8. **Find the Indirect Tax?**
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax

9. **National Democratic Alliance (NDA) was founded in**
1) 1998 2) 1999 3) 2000 4) None of these

10. **At present member nations of NATO?**
1) 27 2) 28 3) 29 4) None of these

11. **Who is associated with Bachpan Bachao Andolan?**
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi

12. **Income Tax Day observed every year in India on…..**
1) June 29 2) July 24
3) August 29 4) September 15

13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar

14. **Who is Takehiko Nakao?**
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank

15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj

16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama

17. **Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..**
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017

18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**



A. Ravi Prakash Reddy
Senior Faculty

1) Veerappa Moily 2) Shashi Tharoor
3) Ashwani Kumar 4) None of these

19. **Rahul Chaudhari is associated with which sport?**
1) Billiards 2) Hockey
3) Shooting 4) Kabaddi

20. **Who among the following person is NOT associated with BRICS countries?**
1) Mauricio Macri 2) Vladimir Putin
3) Jacob Zuma 4) Xi Jinping

21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by

FOR ALL COMPETITIVE EXAMS

defeating Stan Wawrinka (Switzerland).
3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
4) All of the above

22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**



1) Amitabh Bachchan
2) Shah Rukh Khan
3) Priyanka Chopra 4) None of these

23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
1) Kotak Mahindra 2) AXIS Bank
3) HDFC Bank 4) ICICI Bank

25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
1) Arvind Subramanian
2) Arvind Panagariya
3) Ajit Kumar Doval
4) Nand Kishore Singh (N. K. Singh)

26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July

27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
1) New Delhi 2) Mumbai
3) Chennai 4) Hyderabad

28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
1) Bahujan Samaj Party (BSP)
2) Samajwadi Party (SP)
3) Nationalist Congress Party (NCP)
4) All India Trinamool Congress (AITC)

29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
1) World Trade Organisation (WTO)
2) World Economic Forum (WEF)
3) International Monetary Fund (IMF)
4) Organisation for Economic Co-operation and Development (OECD)

30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
1) FICCI 2) FIPO
3) FSSAI 4) None of these

31. **Which of these are payment banks in India?**
1) Airtel Payments Bank
2) Paytm Payments Bank
3) India Post Payments Bank
4) All of the above

32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
1) New Delhi 2) Mumbai
3) Bengaluru 4) Hyderabad

33. **What is the 'Malabar Exercise 2017'?**
1) It is the naval exercise amongst USA, UK and India.
2) It is the naval exercise amongst Russia, Japan and India.
3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
4) It is the naval exercise amongst USA, India and Japan.

34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan

35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
1) WTO 2) WHO 3) ILO 4) WEF

36. **Find the correct statement?**
1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
